Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 78 పేజీలు 8 వెల : 5 మంగళవారం 09 సెప్టెంబర్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# విశాఖ నగర అభివృద్ధికి ఐఎఫ్‌సీ నిధులు

విశాఖపట్నం: విశాఖ నగరాభివృద్ధి కోసం అంతర్జాతీయ ఆర్థిక సంస్థ (IFC) నుంచి విశాఖపట్నం మహానగర పాలక సంస్థ (GVMC) రుణం తీసుకునేందుకు ఒప్పందం కుదిరింది. సీఎం చంద్రబాబు సమక్షంలో ఐఎఫ్‌సీ-జీవీఎంసీ అధికారులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అనంతరం జీవీఎంసీ అధికారులు ముఖ్యమంత్రితో సమావేశమై త్వరలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టు గురించి వివరించారు. ఈ ఒప్పందంతో భారతదేశంలో మొదటిసారిగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి ప్రత్యక్ష రుణం పొందిన మున్సిపల్ కార్పొరేషన్‌గా జీవీఎంసీ నిలిచిందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా విశాఖపట్నంలోని మధురవాడ జోన్2లో ఆధునిక మురుగునీటి వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. మొత్తం రూ.553 కోట్లు వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో రూ.498 కోట్లను ఐఎఫ్‌సీ రుణంగా ఇవ్వనుంది. మిగిలిన మొత్తంలో అమృత్ 2.0 నుంచి రూ.45.64 కోట్లు, జీవీఎంసీ సొంత నిధులు రూ.9.36 కోట్లు వినియోగించనుంది. జీవీఎంసీ తన సొంత ఆదాయ వనరుల ద్వారా ఈ రుణాన్ని తిరిగి ఐఎఫ్‌సీకి చెల్లించనుంది. 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ రుణానికి వడ్డీ రేటు 8.15 శాతం (ఫ్లోటింగ్)గా నిర్ణయించారు. త్వరలో మొదలయ్యే మధురవాడ మురుగునీటి ప్రాజెక్టుతో 100 శాతం అండర్‌గ్రౌండ్ మురుగునీటి నెట్‌వర్క్, ఆధునిక పంపింగ్, లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రం ఏర్పాటు చేసి నీటిని రీసైక్లింగ్ చేయనున్నారు. 30 ఏళ్ల జనాభా వృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దీనిని డిజైన్ చేశారు.

## ఐదేళ్లో విద్యను భ్రష్టు పట్టించిన వైకాపా

**మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు**



విజయవాడ: మెడికల్ కాలేజీలపై వైకాపా నేతల వ్యాఖ్యలను మంత్రి కొల్లు రవీంద్ర ఖండించారు. అభివృద్ధికి, అమ్మకానికి తేడా తెలియని వ్యక్తులు వైకాపా నాయకులని ఎద్దేవా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో వైద్య విద్యను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మచిలీపట్నం మెడికల్ కాలేజీకి జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. వైకాపా నేతలు తప్పుడు ఆరోపణలను నమ్ముకున్నారని విమర్శించారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. పీపీపీ పద్ధతితో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తే తప్పేంటని నిలదీశారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే మచిలీపట్నం మెడికల్ కాలేజీ పనులు పూర్తయ్యాయని చెప్పారు. హామీ మేరకు సంక్షేమ పథకాలన్నీ అమలు చేశామన్నారు. మెడికల్ కాలేజీలపై వైకాపా నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు.

## వైకాపా సభ్యులు ప్రజా తీర్పును గౌరవించాలి

**అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలి: స్పీకర్**



అనకాపల్లి:అసెంబ్లీ సమావేశాలకు హాజు కావడం ద్వారా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వైకాపా సభ్యులకు సూచించారు. గెలిపించిన ప్రజలను వంచించడం తగదని అన్నారు. ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈ నెల 18 నుంచి ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు వైకాపా ఎమ్మెల్యేలు హాజరుకావాలని శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు కోరారు. సోమవారం అనకాపల్లిలో పర్యటించిన ఆయన.. మీడియాతో మాట్లాడారు. యూరియాపై వైకాపా నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని సమస్యలపై చర్చించేందుకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలన్నారు. అందరు ఎమ్మెల్యేలలాగే వైకాపా ఎమ్మెల్యేలకు కూడా సమయం ఇస్తామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు. సమస్యలపై చర్చించడానికి విపక్ష పాత్రఅసవరం లేదన్నారు. అది ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం వస్తుందే తప్ప డిమాండ్ చేస్తే రాదన్నారు.



# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక


**ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి**

**ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం**

**సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్**

**సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన**

న్యూఢిల్లీ: జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.
అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు-భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు-లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండి కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి.



# రాష్ట్రంలో యూరియా సమస్యకు చెక్

**నడ్డాతో మాట్లాని సిఎం చంద్రబాబు**

**ఉల్లిని సకాలంలో కొనేగోలు చేయాలని ఆదేశం**

**అధికారులతో సమీక్షించిన చంద్రబాబు**

అమరావతి: రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మొత్తం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు- అధికారులు ఆయనకు వివరించారు. యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, ఆర్టీజీఎస్, తురకపాలెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతున్నట్లు- అధికారులు సీఎంకు తెలిపారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. అందుకు నడ్డా సానుకూలంగా స్పందించారు. కేంద్రమంత్రి జేపీ నడ్డాకు చంద్రబాబు నాయుడు ఫోన్ చేశారు.. రాష్ట్రంలో యూరియా సరఫరాపై సమీక్ష నిర్వహించిన సీఎం.. సమావేశం మధ్యలోనే జేపీ నడ్డాకు ఫోన చేశారు.. కాకినాడ తీరానికి వచ్చే నౌకలో 7 వేగన్లు.. ఏపీకి కేటాయించాలని కోరారు.. దీనిపై సానుకూలంగా స్పందించారట నడ్డా.. ఇక, దీంతో, రాష్ట్రానికి 17,293 మెట్రిక్ టన్నుల యూరియాను కాకినాడ పోర్టులో దిగుమతికి జీవో జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కోసం ఎదురు చూస్తున్న జిల్లాలకు యుద్ధప్రాతిపదికన యూరియాను పంపాలని అధికారులను ఆదేశించారు మంత్రి అచ్చెన్నాయుడు.. రైతులకు ఎక్కడా యూరియా సమస్య లేకుండా చూడాలని స్పష్టం చేశారు..
ఇక, రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉందని మంత్రి అచ్చెన్నాయుడికి తెలిపారు అధికారులు.. యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అచ్చెన్నాయుడు.. ఎరువుల కేటాయింపు అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో ఫోన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడటం వలనే రాష్ట్రానికి యూరియా కేటాయింపు జరిగిందన్నారు.. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.. మరోవైపు, రబీ సీజన్ కు కేంద్రం 9.3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను రాష్ట్రానికి కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు. రబీ సీజన్‌లో యూరియా పంపిణీకి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని సీఎం అన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర రూ.1,200కు తగ్గకుండా చూడాలని స్పష్టం చేశారు. ఒకవేళ తగ్గితే.. మిగిలిన డబ్బును ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అరకు కాఫీకి సోకిన కాయ తొలుచు తెగులుపై చంద్రబాబు ఆరా తీశారు. ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తురకపాలెం గ్రామ ఆరోగ్య పరిస్థితిపై నిత్యం సమీక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.




# ఎపిలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు

**టిటిడి ఇవోగా మరోమారు అశోక్ కుమార్ సింఘాల్**

**జిఎడి కార్యదర్శిగా శ్యామలారావు నియామకం**

అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును బదిలీ చేసింది. ఆయన స్థానంలో టీటీడీ ఈఓగా అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. గతంలోను సింఘాల్ టిటిడి ఇవోగా పనిచేశారు. మరోమారు ఆయనకు అవకాశం ఇవ్వడం గమనార్హం. ఇకపోతే శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శిగా అనంత్‌రామ్‌ను బదిలీ చేశారు. రెవెన్యూశాఖ (ఎండోమెంట్) కార్యదర్శిగా ఎం.హరిజవహర్‌లాల్‌ను నియమించారు. ఆ స్థానంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు వినయ్ చంద్‌ను రిలీవ్ చేసింది.అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమించింది. మైనార్టీ, సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్‌ను బదిలీ చేసింది. ఫ్యాక్టరీస్, బాయిలర్స్ అండ్ ఇన్సురెన్స్, మెడికల్ సర్వీసెస్ కార్యదర్శిగా ఎం.వి.శేషగిరి బాబు బదిలీ చేసింది. ఆయనకు లేబర్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.ఇక వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎంటీ-. కృష్ణబాబును.. రోడ్లు, భవనాలు శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. అలాగే పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆరోగ్య శాఖ కార్యదర్శిగా సౌరవ్ గౌర్‌ను బదిలీ చేశారు. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ మీనాను నియమించారు. ఆయనకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను బదిలీ చేశారు. ఐఏఎస్‌ల బదిలీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు గత కొన్ని రోజులుగా తీవ్ర కసరత్తు చేశారు.



21 నుంచి దసరా సెలవులు

## మావాడు రాజకీయాల్లో వస్తున్నాడు

**కొడుకుతో కలసి ఉల్లి మార్కెట్ సందర్శించిన షర్మిల**

క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా



2లో..

# మూసీ ప్రక్షాళనన చేపట్టి తీరుతాం



అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళు తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశు వుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేద్దోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళ్తున్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.అప్పట్లో ఐటీ- మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్ల తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు- లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

## మొసలి కన్నీరు కార్చడంలో కెటిఆర్ దిట్ట

హైదరాబాద్: ములుగు మల్టిపర్పస్ వర్కర్ మైదం మహేశ్ జీతం ఆలస్యానికి ప్రభుత్వానికి సంబంధం లేదని, జీతాన్ని ప్రాసెస్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరిని విధుల్లోంచి తొలగించామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఇవాళ ఒక ప్రకటన విడుదల చేశారు. మైదం మహేశ్ మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కేటీ-ఆర్ వాడుకుంటు-న్నారని ఆరోపించారు. టీ-ఆర్ఎస్ హయాంలో పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు రాక సమ్మెలు చేసిన రోజులు ప్రజలు మరిచిపోలేదని అన్నారు. సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా కలెక్టరేట్ల ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసనలు చేస్తే పట్టించుకోని కేటీఆర్ ఇవాళ మొసలి కన్నీరు కారుస్తున్నారని చెప్పారు. వేలాది పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల్లాగే ప్రతి నెల జీతాలు చెల్లిస్తున్నామన్నారు. ఇందుకోసం గ్రీన్ ఛానెల్ విధానాన్ని ప్రవేశపెట్టి, జీతాలు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడు జీతం వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. మైదం మహేశ్ జీతం

ప్రాసెస్ చేయడానికి కారకులైన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశామని, బిల్ కలెక్టర్ ను విధుల్లోంచి తొలగించామని, అదే విధంగా మహేశ్ కుటు-ంబానికి ఆర్థిక సాయం కూడా అందించామని చెప్పారు. ములుగు నూతన మున్సిపాలిటీగా ఏర్పా-టైయ్యిందని, ఈ క్రమంలో పంచాయతీ పద్దు నుంచి మున్సిపాలిటీ శాఖలోకి కార్మికులను మార్చి జీతాల చెల్లింపు పక్రియ కొనసాగుతోందని తెలిపారు.

## వాహన కొనుగోలు దారులకు దసరా బొనాంజా

### జిఎస్టీ తగ్గించడంతో ఆగిపోయిన క్రయవిక్రయాలు

### దసరా నాటికి కొత్త వాహనాల కోసం ఎదురు చూపు



ముంబై:అధిక ధరలతో ఆందోళన చెందుతున్న సామాన్యులకు కేంద్రం సవరించిన జీఎస్టీ భారం ఊరట కలిగిస్తుంది. కొత్తగా జీఎస్టీ మూడు స్లాబులుగా విభజించారు. పాత విధానంలో ఉన్న 12శాతం, 28శాతం స్లాబులను పూర్తిగా తీసివేస్తూ.. 5శాతం, 18శాతంతో పాటు విలాసవంతమైన వాటిపై 10శాతం జీఎస్టీని చేర్చుతూ కొత్త సంస్కరణలకు కేంద్రం తీసుకువచ్చింది. దీంతో వాహనరంగంలో మార్పులు కానరానున్నాయి. ప్రధానంగా అనేక రకాల వాహనాల ధరలు భారీగా తగ్గనున్నట్లు ఆటో మొబైల్ రంగ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. నిత్యావసర వస్తులపై పన్నుల భారాన్ని భారీగా తగ్గించింది. ప్రధానంగా హెయిర్ ఆయిల్ షాంపులు, నెయ్యి, చీజ్, నామ్కిన్లు, వంట పాత్రలు, తదితర వాటిపై ఉన్న 12శాతం, 18శాతం జీఎస్టీని తగ్గించి 5శాతం జీఎస్టీ స్లాబులో చేర్చారు. అలాగే ఆరోగ్య జీవిత బీమాలపై గతంలో 18శాతం ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలిగించి జీరో జీఎస్టీగా మార్చటం కూడా ప్రజలకు ఊరట కలిగించేవే. అలాగే ఆరోగ్యానికి సంబంధించిన దయాగ్నస్టిక్ కిట్లు-, గ్లూకోమీటర్లు కళ్లద్దాలు కూడా జీరో జీఎస్టీ పరిధిలోకి రావటం మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరటగా చెబుతున్నారు. అలాగే విద్యకు సంబంధించిన మ్యాప్‌లు, పుస్తకాలు, క్రేయాన్‌లు, ఎరేజర్‌లు తదితర విద్య, విద్యార్థులకు సంబంధించిన వాటిపై గతంలో ఉన్న 5శాతం 12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించి, జీరో జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావటం పేద విద్యార్థులకు ఊరట కలిగించే అంశం. ఇక వీటితోపాటు- అనేక ఎలక్ట్రిక్రల్ ఉత్పత్తులతో పాటు- ఇతర నిత్యావసర వస్తువులపై జారీగా జీఎస్టీ తగ్గింపులు చేస్తుండటంతో 22వ తేదీ కోసం కొనుగోళుదారులు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త జీఎస్టీ టారిఫ్‌లను ప్రకటించటంతో వాహనరంగ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నెల 22వ తేదీ నుంచి అనేక వస్తువులు, వాహనాలపై జీఎస్టీ భారం భారీగా తగ్గుతుండటంతో ప్రజలు ఎంతమేరకు తగ్గుతాయో అని ఎదురు చూస్తున్నారు. కొనుగోళ్లను మరో రెండు వారాలు వాయిదా వేసుకుంటున్నారు. రానున్నది దసరా సీజన్ కావడంతో వాహనాలు కొనుగోలు చేయడం ఆనవాయితీ. అయితే దసరాకు కొనే వాళ్లంతా కొత్త బుకింగ్‌లు వాయిదా వేసుకున్నారు. 22 తరవాతనే వారు ప్లాన్ చేసుకుంటున్నారు. సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుపై కూడా ప్రభావం కనపడనుంది. వీటితోపాటు- వ్యవసాయరంగానికి సంబంధించిన ట్రాక్టర్లు, పురుగు మందులు, నీటిపారుదల శాఖకు సంబంధించిన మోటార్లు, విద్యకు సంబంధించిన పుస్తకాలు, ఇతర వాటిపై కూడా జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఉండనుంది. ఈ క్రమంలో 22వ తేదీ వరకు కొనుగోళ్లు నెమ్మదించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో ప్రస్తుత కొనుగోళ్లు తగ్గి మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. దసరాకు పది రోజుల ముందు సెప్టెంబరు 22వ తేదీ నుంచే తగ్గించిన కొత్త జీఎస్టీ అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా జీఎస్టీల తగ్గింపు ప్రభావం వాహన మార్కెట్‌పై తీవ్రంగా కనిపించనుంది. సెప్టెంబరు 3న కొత్త జీఎస్టీ శ్లాబులను ప్రకటించటంతో వాహనాలు కొనుగోలు చేయాలనుకునేవారు ఆలోచనలో పడ్డారు. కొత్త జీఎస్టీలో 28శాతం నుంచి 18శాతానికి వాహనాలపై జీఎస్టీని తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుతుండటంతో వాహనాలు కొనుగోలు చేసేవారు మరో రెండువారాలు నిరీక్షించేందుకు సిద్ధమయ్యారు. మధ్యతరగతి ప్రజలు అధికంగా వినియోగించే 350 సీసీలోపు బైకులపై జీఎస్టీని ప్రభుత్వం 28శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. పదిశాతం జీఎస్టీ తగ్గుదలతో భారీగా ధరల్లో మార్పు కనిపిస్తుంది. అలాగే 100 సీసీ, అపై సామర్థం ఉన్న బైకుల ధర రూ.1 లక్షకు పైగా ఉన్నాయి. ఇక ఇటీ-వల ఎక్కువ క్రేజీ ఉన్న ఎలక్ట్రిక్రల్ బైక్‌ల ధర రూ.30 వేల నుంచి రూ.లక్షకుపైగా ఉన్నాయి. వీటిపై కూడా 10శాతం జీఎస్టీ తగ్గుదల ఉంది. ఈ లెక్కన ద్విచక్రవాహనాలపై కనిష్టంగా రూ. 6 వేల నుంచి గరిష్టంగా సుమారు రూ.12.50 కోట్ల వరకు ధరలు తగ్గనున్నాయి. దీంతో ప్రతీనెల బైకులపై గరిష్టంగా సుమారు రూ 12.50కోట్ల వరకు వినియోగదారులకు పన్ను తగ్గింపుతో లబ్దిచేకూరే అవకాశం ఉంది. అలాగే డీజిల్, పెట్రోల్, ఎలక్ట్రిక్రల్ కార్లపై కూడా జీఎస్టీ ప్రభావం తీవ్రంగానే ఉంది. కార్లపై కూడా 28శాతం జీఎస్టీని 18శాతానికి తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుదలతో కార్లపై కనిష్ఠంగా రూ.90వేల నుంచి రూ.1.50లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి. ఈ లెక్కన కార్లపై నెలకు రూ. 6 కోట్లు- నుంచి రూ.15కోట్ల వరకు జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు లబ్ధిచేకూరే అవకాశం ఉందని అంచనా. మొత్తంగా జీఎస్టీ తగ్గింపుతో ప్రతిఏటా బైకులు, కార్ల కొనుగోళ్లపై సుమారుగా రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు వినియోగదారులపై జీఎస్టీ భారం తగ్గనుంది. కేంద్రం ప్రకటనతో ప్రస్తుతం షోరూముల్లో బుకింగ్‌లు భారీగా తగ్గిపోయాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు మరో రెండు వారాలు ఆగితే తగ్గింపు ధర లభిస్తుందనే ఆశతో ఉన్నారు.

## 21 నుంచి దసరా సెలవులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

## చర్లపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత సిగ్గుచేటు

హైదరాబాద్: మహారాష్ట్ర పోలీసులు వచ్చి 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ ను పట్టుకుంటే తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 12 వేల కోట్ల డ్రగ్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి, ఇక్కడి కంపెనీలో కార్మికులుగా చేరి, నెలల తరబడి పనిచేసి అక్కడ డ్రగ్స్ తయారు చేస్తున్నారని నిర్ధారించారని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత నీకు, పోలీసులకు సమాచారం లేకుండా 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుకున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. 21 నెలల నుంచి ఆ డ్రగ్స్ కంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమైనా ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. ఇంత మొత్తంలో డ్రగ్స్ దొరకడం భారతదేశంలోనే ఇది రెండో ఘటన అని కేటీఆర్ తెలిపారు. గతంలో గుజరాత్‌లో 21వేల కోట్ల డ్రగ్స్ దొరికాయని కేటీ-ఆర్ గుర్తుచేశారు. దాని తర్వాత ఇప్పుడు హైదరాబాద్ చర్లపల్లిలో 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ దొరికాయని తెలిపారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇంత డ్రగ్స్ పట్టు-కున్నప్పటికీ తెలంగాణ పోలీసులకు సమాచారం లేకపోవడం సిగ్గుపడాల్సిన విషయమని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి ముడుపులు అందాయేమో, అందుకే చూసి చూడనట్టు ఉన్నారని అనుమానం వ్యక్తం చేశారు. లేదంటే ఎవరు పోస్టులు పెడుతున్నారు.. ఎవరు రీట్వీట్‌లు పెడుతున్నారో చూడటం, గణేశుల దగ్గర కేసీఆర్ పాటలు పెట్టిన డీజే బాక్సులు తీసుకుపోవడంలో బిజీగా ఉన్నారేమో అని ఎద్దేవా చేశారు.

## మావాడు రాజకీయాల్లో వస్తున్నాడు



కర్నూలు: అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు

కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు. ఇలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు- ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా వైసీపీ పార్టీ మీద ఈ ప్రకటన ప్రభావం బాగానే చూపుతోంది. ఈ ఉదయం కర్నూల్‌లోని ఉల్లి మార్కెట్‌ను షర్మిల తన కుమారుడు రాజారెడ్డితో కలిసి సందర్శించారు. పర్యటనకు ముందు రాజారెడ్డి తన అమ్మమ్మ వైఎస్ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఇది రాజకీయ ప్రవేశానికి సంకేతంగా కనిపిస్తోంది.

## ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కెసిఆర్



హైదరాబాద్:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతోపాటు- ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు- సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని.. ఆ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన చేసి చూపించామని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసికట్టు-గా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు- కేబినెట్ అంతా అండగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉందని భట్టి విమర్శించారు.

## లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుం డటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు.ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించే స్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పొరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పొరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్దిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి.చిత్తశుద్ధి ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

ఉత్తేజిత దినపత్రిక



# ఆహార పదార్థాలను వృధా చెయ్యొద్దండి.

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 08.**





నగరంలోని అన్నా క్యాంటీన్లలో అందిస్తున్న ఆహార పదార్థాలను వృధా చేయకుండా కావలసినంత మేరకు బొంచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలను కోరారు. నగరంలోని న్యూ బాలాజి కాలనిలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ను సోమవారం కమిషనర్ పరిశీలించారు. ఆన్లైన్ ద్వారా ప్రజలకు ఇస్తున్న టోకెన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆహార పదార్థాలను వృధా చేయవద్దని ప్రజలను కోరారు. క్యాంటీన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆహార పదార్థాల జాబితా, క్యాంటీన్ అందుబాటులో ఉండే సమస్యలతో కూడిన బోర్డు లు అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని అన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని అన్నారు. ఆహార పదార్థాలు తీసుకునే వారు క్యూ పద్ధతి పాటించాలని అన్నారు. ఆహార పదార్థాలను తగినంత వడ్డించి, వృధా కాకుండా చూడాలని క్యాంటీన్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

# మ్యాజిక్ డ్రైన్ కు ఎమ్మెల్యే భూమి పూజ..!

**పంచాయతీలలో నిర్వీర్యం చేసిన వైసీపీ.**

**పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన కోనేటమ్మపల్లె**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి సెప్టెంబర్ 8 -**



గత వైసిపి ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని నేడు పంచాయతీరాజ్ వ్యవస్థలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెనుమార్పులు తీసుకొచ్చారని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొనేటమ్మ పల్లె గ్రామంలో మ్యాజిక్ డ్రైన్ కు ఎమ్మెల్యే , గ్రామ సర్పంచ్ పోతుల దామోదర్ రెడ్డి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి ల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు . ముందుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు ప్రభుత్వ శాఖల అధికారులు టిడిపి నాయకులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్ట మొదటిగా పంచాయతీరాజ్ మంత్రి కాలుష్య నివారణలో భాగంగా గ్రామాలలో మురుగునీటి కార్యక్రమాలను కాలువల ద్వారా కాకుండా భూమికి స్వీయ స్వభావమైన నీటిని పీల్చుకునే గుణానికి ప్రాధాన్యతనిస్తూ రెండున్నర అడుగుల లోతు గుంతను ఒక అడుగు వెడల్పు కాలువ రూపంలోనే కొంత తీసుకొని దానిలో కింది భాగం నుండి 70,45,35,20 ఎం ఎంల కంకరణలను పొరలు పొరలుగా ఏర్పాటు చేసి కాలువ నిర్మాణం చేపడతారన్నారు .మ్యాజిక్ డ్రైన్ అనేది భూగర్భంలో నిర్మించబడే ఒక ప్రత్యేకమైన డ్రైనేజీ వ్యవస్థని మురుగునీరు బయట నిలిచిపోకుండా భూమిలోని మట్టిలోకి నేరుగా వెళ్లిపోయేలా దీని రూపొందిస్తారు అన్నారు. జిల్లాలో నందికొట్కూరు మండలంలోని కోనేటమ్మ పల్లె గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడం సంతోషమన్నారు. గ్రామాలలో పరిశుద్ధ వ్యవస్థను మెరుగుపరచడమే మ్యాజిక్ డ్రైన్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీడి దాస్ ,ఈఓఆర్డి రంగనాయకులు , ఏపీఓ అలివేలు మంగమ్మ ,పంచాయతీ కార్యదర్శి అనురాధ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ , మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10న శ్రీమాన్ గౌరి పెద్ది రామసుబ్బశర్మ 103వ జయంతి, శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి 44వ వర్ధంతి

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 08.**

తిరుమల శ్రీవారికి అమూల్యమైన సేవలందించిన శ్రీమాన్ గౌరి పెద్ది రామసుబ్బశర్మ 103వ జయంతి, శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి 44వ వర్ధంతి వేడుకలను సెప్టెంబర్ 10వ తేదీన టిటిడి నిర్వహించనుంది. ముందుగా ఉదయం 09.00 గం.లకు శ్వేత భవనం ముందు ఉన్న శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి విగ్రహానికి, తదుపరి ఎస్వీ ఓరియంటర్ కాలేజీ పరిసరాలలో ఉన్న శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు.అదేరోజు తిరుపతిలోని శ్రీ అన్నమాచార్య కళామందిరంలో మొదటి సెషన్ లో ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, రెండో సెషన్ లో సాయంత్రం 06.00 గం.ల నుండి 08.00 గం.ల వరకు శ్రీ గౌరిపెద్ది రామసుబ్బ శర్మ లకు సంబంధించిన సాహితీ సదస్సు నిర్వహిస్తారు.

# నాగ ముని కి పదవి రావడం హర్షించదగ్గ విషయం... పబ్బతి.

**మాజీ పీపీగా చేసిన సేవలే గుర్తింపుని తెచ్చాయి.**

**పార్టీ అభివృద్ధికి కృషిచేసిన నాగ ముని.**

**అభినందనలు తెలిపిన మాల మహానాడు అధ్యక్షుడు పబ్బతి శివప్రసాద్.**

**నందికొట్కూర్,సెప్టెంబర్ :8:( ఉత్తేజిత ప్రతినిధి ):**




కర్నూలు పట్టణంలో మాజీ పీపీగా సేవలు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంజాయి నాగ ముని సేవలను గుర్తించి విద్యా డైరెక్టర్ గా నేడు అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమని నందికొట్కూరు మాల మహానాడు అధ్యక్షులు పబ్బతి శివప్రసాద్ పాలమరి నాగరాజులు అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా కోర్టు ఆవరణంలో జి నాగ ముని ని మాల మహానాడు నాయకులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో టిడిపి పార్టీ అభ్యర్థులు పాణ్యం, నందికొట్కూరు నియోజకవర్గాలలో అభ్యర్థుల గెలుపు కోసం గంజాయి నాగము ని విశేష కృషి చేశారని వారు తెలిపారు. నాగ ముని కృషిని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు నాగమునికి రాష్ట్ర నూతన విద్యా డెవలప్మెంట్ ఇన్ ఫ్రాక్చర్ డైరెక్టర్ గా ఇవ్వడం గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో

జి నాగ ముని ఎన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వి లక్ష్మీనారాయణ, జనరల్ జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు బడే సాహెబ్ రంగా రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 8 సోమవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారిని, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారి తో ఎమ్మిగనూరు,పత్తికొండ నియోజకవర్గం పరిశీలికులు,రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి గారు కలిసి 9వ తారీకు రైతుల సమస్యలపై జరిగే రైతు పోరు కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కనీస సౌకర్యాలు లేని ప్రభుత్వ హాస్పిటల్

**సిబ్బంది కొరతతో బాధపడుతున్న స్టాఫ్, పలుమార్లు ప్రభుత్వానికి తెలిపిన పట్టించుకోని ప్రభుత్వం**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**







ఎమ్మిగనూరు సెప్టెంబర్ 8 సోమవారం లివైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పూర్తిగా హాస్పిటల్ నిర్మించింది.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత హాస్పిటల్ కి సంబంధించి వసతులు కల్పించలేక పోతుంది.పట్టణంలోనే ప్రభుత్వ హాస్పిటల్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు పార్టీ నాయకులతో కలిసి సందర్శించి,అక్కడ ఉన్న ఆఫీస్ స్టాఫ్ తోను, పేషంట్లతోనూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్పిటల్లో వసతులను, మెడిసిన్ స్టాకును చిన్నపిల్లల వార్డులను జనరల్ వార్డులను,స్కానింగ్ సెంటర్ ను,ల్యాబ్ లను, ఆపరేషన్ థియేటర్లను, కాన్పు వార్డులను పరివేక్షించారు.శ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ హాస్పిటల్లో కనీస సౌకర్యాలు కూడా లేవు, చిన్న పిల్లలకు సంబంధించి డాక్టర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు దాదాపు రోజుకు 200 మంది చిన్న పిల్లలు జ్వరాలతో హాస్పిటల్ కి వస్తున్నారు కానీ సూపర్ డెంట్ తో పాటు ఇంకొక డాక్టర్ మాత్రమే ఉన్నారు తక్షణమే కూటమి ప్రభుత్వం స్టాఫ్ ను ఇవ్వాలని,ల్యాబ్ లో సంబంధించిన కిట్లు సరిగా లేక టెస్టులు చేసి రిజల్ట్ కొరకు 5 రోజులు వేచి ఉండాలని,100 పడకల హాస్పిటల్లో బెడ్స్,మంచాలు సరిగా లేక రోగులు ఇబ్బంది పడుతున్నారని,ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ కు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాస్పిటల్ కి వస్తారని కనీస సౌకర్యాలు, భోజనాలు చేయడానికి సరైన వసతులు లేవు అని, వచ్చిన ప్రజలు ఓపి తీసుకోవాలంటే ఎండలోను వానలోను తప్పనిసరిగా నిలబడాలని వాటికి షెడ్లు నిర్మించాలని,హాస్పిటల్ చుట్టుపక్కల కాంపౌండ్ వాల్ లేక పందులు,కుక్కలు హాస్పిటల్ వెలుపులకి వస్తున్నాయని,హాస్పిటల్ చుట్టుపక్కల చెత్త చెదారులతో నిండి వచ్చిన ప్రజలకు ఇంకా రోగాలు వస్తాయని భయపడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, పాల శ్రీనివాసరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, కౌన్సిలర్ నీలకంఠ పట్టణ జనరల్ సెక్రటరీ అల్తాఫ్, చేనేత మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ మధుబాబు, నియోజవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ రమేష్,ఎమ్మిగనూరు మండలం యూత్ అధ్యక్షులు బసిరెడ్డి, 5 వ వార్డ్ ఇబ్రహీం, స్టూడెంట్ వింగ్ సోమశేఖర్, బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ మంజునాథ్, తిమ్మాపురం బజారి, కడవెళ్ల ఉరుకుందు,సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా, సోషల్ మీడియా ఆసిఫ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలో హోం లోన్ తీసుకోవాలనుకుంటున్నారా?




సొంత ఇల్లు కొనుగోలు చేయాలన్నా.. కట్టుకోవాలన్నా చాలా మంది లోన్ల కోసం చూస్తుంటారు. చాలా బ్యాంకులు ఇప్పుడు హోం లోన్లు ఆఫర్ చేస్తుంటాయి. అయితే వడ్డీ రేట్లు మాత్రం.. బ్యాంకుల్ని బట్టి వేర్వేరుగా ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఇంకా ఎన్నో విషయాల్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఏయే అంశాల్ని పరిశీలించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

గృహ రుణం: చాలా మంది ఇంటిని సొంతం చేసుకోవాలనుకునే కలను నెరవేర్చుకునేందుకు బ్యాంకు లోన్‌పై ఆధారపడతారు. అయితే వీరు హోం లోన్ దరఖాస్తు చేసే ముందు కొన్ని విషయాల్ని పరిశీలించాల్సి ఉంటుంది. అవేంటో మనం ఇప్పుడు చూద్దాం. ముందుగా క్రెడిట్ స్కోరు కీలకంగా ఉంటుంది. మీ క్రెడిట్ స్కోరు రుణ దరఖాస్తుపై నేరుగా ప్రభావం చూపుతుందని చెప్పొచ్చు. బ్యాంకులు 700 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు కలిగి ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యం ఇస్తాయన్న సంగతి తెలిసిందే. కాబట్టి.. మీ క్రెడిట్ హిస్టరీ, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టును లోన్‌కు దరఖాస్తు చేసే 6 నెలల ముందు నుంచే తప్పనిసరిగా చెక్ చేసుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా హోం లోన్ కోసం దరఖాస్తు చేసినప్పుడు బ్యాంకులు.. దరఖాస్తుదారుల అకౌంట్ స్టేట్‌మెంట్స్ తీసుకుంటాయి. గత 6 నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్ ఆధారంగా బ్యాంకులు మీ రీపేమెంట్ సామర్థ్యం అంచనా వేస్తాయి. మీ అకౌంట్ సగటు బ్యాలెన్స్ కనీసం హోం లోన్ ఈఎంఐకి సమానంగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది.

చాలా మంది హోం లోన్ తీసుకునేటప్పుడు ఇంటి విలువకు సరిపడా మొత్తం లోన్ పొందొచ్చని అనుకుంటుంటారు. కానీ బ్యాంకులు ఇంటి విలువలో కనీసం 10 నుంచి 20 శాతం మొత్తాన్ని డౌన్ పేమెంట్ చెల్లించాలని అడుగుతాయి. మిగతా మొత్తానికి సరిపడా లోన్ అందిస్తాయి. అందుకే.. ఈ డౌన్ పేమెంట్ మొత్తం సమకూర్చుకునేందుకు ముందు నుంచే పొదుపు చేయడం ఉత్తమం.

ఇక రూ. 50 లక్షల హోం లోన్‌ను 20 ఏళ్ల కాల వ్యవధితో ప్రస్తుత 9 శాతం వడ్డీ రేట్ల ప్రకారం చూస్తే ఈఎంఐ దాదాపుగా రూ. 45 వేలు పడుతుంది. అందుకే.. లోన్ కోసం దరఖాస్తు చేసేటప్పుడు దాదాపుగా ఈ మొత్తాన్ని ఈఎంఐగా చెల్లించేందుకు సిద్ధపడి ఉంటేనే లోన్ కోసం అప్లై చేయాలి. కొన్ని బ్యాంకులు మీ ఇంటి పత్రాల్ని వారి వద్ద డిపాజిట్ చేయమని.. దీని కోసం రిజిస్ట్రేషన్ కూడా చేయించమని కోరుతుంటాయి. దీనినే మెమోరాండమ్ ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్స్ అంటారు. లోన్ మొత్తంలో ఇది 0.5 శాతం నుంచి 0.60 శాతం వరకు ఉంటుంది.మరీ ముఖ్యంగా హోం లోన్ తీసుకునే ముందుగా పలు బ్యాంకులు అందిస్తున్న వడ్డీ రేట్లు, ఆఫర్లను పోల్చుకోవాలి. దీని కోసం సమగ్ర ఆన్ లైన్ పరిశోధన చేయాలి. బ్యాంకులు కొన్ని పండగ సీజన్లలో ప్రాసెసింగ్ ఛార్జీల్ని మాఫీ చేస్తుంటాయి. ఇంకా వడ్డీ రేట్లపైనా డిస్కౌంట్లు ప్రకటిస్తుంటాయి. మరోవైపు ఫ్లోటింగ్ లేదా ఫిక్స్‌డ్ రుణాల వడ్డీ రేట్ల గురించి కూడా స్పష్టంగా తెలుసుకోవాలి. వీటి గురించి ముందుగానే తెలుసుకొని అప్పుడు సరైన లోన్ ప్లాన్ ఎంచుకోవాలి.

ఉత్తేజిత దినపత్రిక

# ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా

**ఉచిత బస్సు వల్ల నష్టపోయిన ఆటో కార్మికులకు నెలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కూటమి ప్రభుత్వం తక్షణమే ఆటో కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలి సిఐటియు డిమాండ్**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 8 సోమవారం కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పథకము ఆటో కార్మికుల కుటుంబాలకు పూర్తిగా నష్టం చేసే విధంగా ఉందని అందువల్ల ఆటో కార్మికులకు గౌరవనీయులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీల మేరకు తక్షణమే నెలకు 12 వేల రూపాయలు జీవన గడుపుటకు ఇవ్వాలని ఎమ్మిగనూరు ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఏపీ ఆటో డ్రైవర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి లేక కుటుంబ జీవనం కొరకు ఫైనాన్స్ ద్వారా అప్పులు తెచ్చుకొని ఆటోలు నడుపుతున్న ఆటో కార్మికులకు నేడు ఉచిత బస్సుల వల్ల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందని సిఐటియు నాయకులు ఆవేదన వ్యక్తపరిచారు కాబట్టి కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు నెలకు కుటుంబానికి 12,000 ఇవ్వాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న 2024 2025 వాహన మిత్ర పథకం డబ్బులు ప్రతి ఆటో డ్రైవర్ కు 25 వేల రూపాయలు ఇవ్వాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా 50 సంవత్సరములు ఉన్నవారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం పీఎఫ్ ఈఎస్ఐ తదితరు డిమాండ్లపై ఎమ్మార్వో శేష పని గారికి డిమాండ్ల పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు శ్రీరాములు ఆదాము సోమేశ్వర నాయుడు రాజు నాగార్జున గౌడ్ శంషాన్ మహాలింగ రామంజి కళ్యాణ్ పీరా సాబ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## 10న అంగన్వాడీ ఆయా పోస్ట్ లకు ఇంటర్వ్యూలు...!

## - ఆత్మకూరు ఆర్డీవో ఆఫీసులో మౌఖిక ఇంటర్వ్యూ

## - నందికొట్కూరు సిడిపిఓ బి.ఎ.మంగావళి

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి సెప్టెంబర్ 8**




- ఐసీడీఎస్ ప్రాజెక్టు నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని నందికొట్కూర్-6 ( బీసీ-సీ), మల్యాల -3( బిసి- ఏ), సున్నంపల్లి( ఈ డబ్ల్యూ ఎస్), మాసపేట (ఓసి ) ,పాతకోట- 4 (ఓసి ), లక్ష్మాపురం -1 (బిసి-డి ), గువ్వలకుంట్ల -2( గ్రూప్-2) ఖాళీగా అంగన్వాడీ ఆయాల-7 పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినులకు ఈనెల 10వ తేదీన మౌఖిక ఇంటర్వ్యూలు జరుగుతాయని నందికొట్కూరు సిడిపిఓ బి.ఎ.మంగావళి తెలిపారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినీలు ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటలకు జరిగే మౌఖిక ఇంటర్వ్యూలకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. అంగన్వాడీ ఆయా పోస్టుకు జతపరచినటువంటి అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు పదవ తరగతి , కులము, స్థానికత, ఆధార్ మరియు రేషన్ కార్డ్, వికలాంగులైనచో డిజెబిలిటీ సర్టిఫికెట్లు తీసుకొని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలియజేశారు.

# శాంతిభద్రతలపై ప్రత్యేక చొరవ

**D.S.P% భార్గవి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ .**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**







ఎమ్మిగనూరు సెప్టెంబర్ 8 సోమవారం పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్.పి భార్గవి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ. వారు మాట్లాడుతూ లాండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చూడాలని శాంతిభద్రతలపై ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,,జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, జిల్లా అధికార ప్రతినిధి సునీల్ కుమార్,పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, నాయకులు పాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి,15వ వార్డ్ ఇన్చార్జి ఫయాజ్, నాయకులు చాంద్,ఇబ్రహీం నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలు పురుగుల మందు డబ్బాలో మద్యం పోసుకొని తాగి హైడ్రామా సృష్టించారని బి వి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 8 సోమవారం పురుగుల మందు డబ్బులు మద్యం పోసుకుని హైడ్రామా సృష్టించిన వైసీపీ నేతలు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుంటే ఆ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ధ్వజమెత్తారు. ఉల్లికి మద్దతు ధర ఇస్తున్నా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో తమకు పుట్టగతులు ఉండవని వైకాపా నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆక్షేపించారు



**ఈనెల 10న అనంతపురంలో సూపర్ సిక్స్- సూపర్ హిట్ విజయోత్సవ సభ నేపథ్యంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే, మడకశిర నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ "బీవీ జయనాగేశ్వర్ రెడ్డి" మడకశిరలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు గారితో భేటి అయ్యారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లు, జనసమీకరణపై చర్చించారు. సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు కూటమి పార్టీల ఎమ్మెల్యేలు హాజరయ్యే ఈ సభకు సుమారు 5 లక్షల మంది తరలివచ్చే అవకాశం ఉందని అంచానా వేశారు.**

# రైతులకు యూరియా అందకుండా కృతిమ కొరత సృష్టిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 8 సోమవారం**



రైతులకు యూరియా అందకుండా కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యవసాయ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. సోమవారం నాడు స్థానికఎమ్మిగనూరు పట్టణంలోని తహసిల్దార్ గారి కార్యాలయం దగ్గర అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండల పరిధిలోని రైతాంగానికి పూర్తిస్థాయిలో యూరియా బస్తాలు అందడం లేదని అన్నారు. వ్యవసాయ అధికారులు పుష్కలంగా యూరియా దొరుకుతుందని చెబుతున్నారు తప్ప, పూర్తిస్థాయిలో అది రైతులకు చేరడం లేదని అన్నారు. ప్రధానంగా మండల పరిధిలోని వ్యవసాయ అధికారులు మరియు కొన్ని ఫర్టిలైజర్ షాప్స్ యాజమాన్యాలతో కుమ్మక్కై వ్యవసాయ అధికారులే యూరియా కృతిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. మరికొన్ని ఫర్టిలైజర్ షాప్స్ లో యూరియా బస్తాలు కావాలంటే వారి దగ్గర మరో రూపంలో పురుగుమందులు కొనాలని నిబంధనలు పెట్టడం సరికాదని అన్నారు. మెట్రిక్ టన్నుల యూరియా బస్తాలు మండల పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్ దుకాణ యాజమాన్యాలకు ఎవరెవరికి ఎంత ఇచ్చారో బహిరంగంగా శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొన్నిచోట్ల వ్యవసాయ శాఖ అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకొని,తర్వాత వారిని వదిలేశారని మండిపడ్డారు. కావున తహసిల్దార్ గారు మండల పరిధిలోని యూరియా కృతిమ కొరత సృష్టిస్తున్న వ్యవసాయ అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, అధిక ధరలకు యూరియాను అమ్ముతున్న ఫర్టిలైజర్ దుకాణాలపై దాడులు నిర్వహించి వారి లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కె.నాగరాజు, వెంకటేష్, ఐఎఫ్టియు నాయకులు బాబు, ఏఐకేఎంఎస్ మండల నాయకులు ఎల్లప్ప,వీరంజిని,మల్లికార్జున, రమేషప్ప,సంజన్న మరియు రైతులు పాల్గొన్నారు

# రైతులను నట్టేట ముంచిన చంద్రబాబు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**







ఎమ్మిగనూరు సెప్టెంబర్ 8 సోమవారం కనీస అవగాహన లేని వారికి మంత్రి పదవులు అన్నదాతల వెన్నంటి ఉండే పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీవైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల అధ్యక్షులు జె. శివారెడ్డి గౌడ్, జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె. ఆర్. లక్ష్మి కాంత్ రెడ్డి, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ 9న 'అన్నదాత పోరు' జయప్రదానికి పిలుపునిచ్చారు.రైతులను చంద్రబాబు సర్కారు అన్నివిధాలుగా నట్టేట ముంచిందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్,జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి,నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె. ఆర్. లక్ష్మి కాంత్ రెడ్డి, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి 'అన్నదాత పోరు' కార్యక్రమాన్ని ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ డివిజన్లలో నిరసన ప్రదర్శన, ఆర్డీఓలకు వినతిపత్రాల సమర్పణ కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమ పోస్టరును ఆదివారం స్థానిక కోన చాంబర్లో ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... చంద్రబాబు సర్కారు వచ్చాక పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. రైతులకు రూ.20 వేలు ఇస్తామని చెప్పి ఆయన మోసం చేశారని గుర్తు చేశారు. కనీస అవగాహన లేని అచ్చెన్నాయుడుకు మంత్రి పదవి ఇచ్చి రైతులను అయోమయానికి గురి చేశారన్నారు. రైతులను ఎరువుల కోసం క్యూలో నిలబెడితే తప్పేంటంటూ పేర్కొనడం రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతోందన్నారు. వైఎస్ జగన్ హయాంలో మేలు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు రైతుల పట్ల ప్రతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని గుర్తుచేశారు. రైతు భరోసా కేం ద్రాలు ఏర్పాటు చేయటంతోపాటు శాశ్వత ఉద్యో గులను కూడా నియమించారన్నారు. రైతులను నేరుగా సేవలు అందేలా కృషి చేశారని గుర్తు చేశారు. ఈ క్రాప్ బుకింగ్లు కూడా వెనువెంటనే చేయటంతోపాటు రూ.730 కోట్లు రైతులకు సం బంధించిన బీమా రుసుము కూడా చెల్లించారని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనం నుంచి దిగుబడి వరకు అనేక జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వంగా ఆయన వ్యవహరించారన్నారు. నేడు రైతులు యూరియా కోసం బారులుతీరాల్సిన దుస్థితి నెల కొందన్నారు. అధికారులు కూడా యూరియా బ్లాక్ లోకి వెళ్లినా చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. 'అన్నదాత పోరు' జయప్రదానికి పిలుపుఈ నెల 9వ తేదీన ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయం దగ్గర శ్రీమతి బుట్టా రేణుక గారి ఆధ్వర్యంలో రైతులకు అండగా అన్నదాత పోరు నిరసన కార్యక్రమం ఉదయం 09.30 గంటలకు ఉంటుందని చెప్పారు. కావున నందవరం మండల నాయకులు,కార్యకర్తలు,రైతులు, అభిమానులు అందరు రేపు ఉదయం 7:30 గంటల ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్ నందు గల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకోవాలని అక్కడి నుండి ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయానికి వెళ్లి శాంతియుతంగా నిరసన తెలియజేసి, సబ్ కలెక్టర్ గారికి రైతుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అందుకు సంబంధించిన పోస్టర్లు పార్టీ శ్రేణులతో కలసి మండల కన్వీనర్ శివారెడ్డి విడుదల చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామకోటేశ్వర్ రెడ్డి,జిల్లా డాక్టర్ విభాగ అధ్యక్షులు హరి రెడ్డి,జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి రమేష్,వాలంటీర్ విభాగజిల్లా ప్రధాన కార్యాదర్శి బాలకృష్ణ,జిల్లా విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ ఆర్.టి.ఐ విభాగ అధ్యక్షులు రాజా శరత్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ భాష నది కైరావడి కృష్ణమూర్తి, వెంకటేష్, మిట్ట సోమాపురం నరసింహులు, తయన్న, బొజ్జన్న, నరసింహులు, శ్రీకాంత్, గోవిందు, వెంకటేష్, బి. నరసింహులు, బి. రాజు,జోహారాపురం, సంజీవ రెడ్డి, బాలనాగి రెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డి, విజయ మోహన్ రెడ్డి, జూరుజాల వీరాస్వామి, కోట వీరేష్, భీముడు, ఈశ్వర్ రెడ్డి, రాయిచోటి నరసింహ రెడ్డి, నరసింహులు, ప్రభాకర్, నారాయణ, సతీష్, రామాంజినేయులు, శేఖర్, బీరప్ప, రామకృష్ణ, చిన్న అనుమంతు, హాలహర్వి తిమప్ప, బుదరు లక్ష్మన్న, ధర్మాపురం రాఘవ రెడ్డి, సుధాకర్,ఖాసీం, నరసన్న,నారాయణ, జగ్గపురం కోతి ఈరన్న, నరసరాజు, బాపురం రాముడు, పెద్ద కొత్తిలి నరసింహులు, రాముడు, రామచంద్ర, బాలరాం, ప్రతాప్, రంగన్న, నరసప్ప, ఏలీయా, బాబు, నాగేంద్ర, కనకవీడు నాగరాజు. పెద్ద నరసింహులు. పెద్ద ఈరన్న. చంద్రబాబు. కురువ. ఈరన్న.

శేఖర్. ఎలక నరసింహులు.చిన్నయ్య. జయరాముడు. ఎలక ఈరన్న. చిన్న ఈరన్న, మరియు వివిధ గ్రామ పంచాయితీ నాయకులు, కార్యకర్తలు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# దుష్ట శక్తుల నుండి మన ఎమ్మిగనూరును కాపాడుకుందాం

**జేపీసీ అధ్యక్షులు నవాజ్..**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 8 సోమవారం**



మతాల మధ్య గొడవలు సృష్టించాలని చూస్తున్న వారి ఎమ్మిగనూరు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విలేకరుల సమావేశంలో నవాజ్ అన్నారు.

వీరు ఎందుకు గొడవ పెడుతున్నారు గొడవలే వీరి అజెండాగా మార్చుకొని మన ఎమ్మిగనూరుని నాశనం చేయాలని చూస్తున్నారు వీళ్ల మొదటి విడతగా సోమప్ప నగర్ లోని చర్చినీ టార్గెట్ చేసి చర్చిలో ఉన్న సామాగ్రి మరియు ఏసుప్రభు బ్యానర్ను వీరు చింపి ఆ చర్చిని పూర్తిగా చిందర బందరుగా చేసి చర్చిలో జరిగిన ఘటనను సిఐ గారు క్రైస్తవ మత పెద్దలను నచ్చచెప్పి మాట్లాడి ఈ సంఘటనను పాల్పడిన వారికి ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని హామీ ఇచ్చి ఆ విషయాన్ని ఎక్కువ ట్రోల్ కాకుండా ఆ సంఘటనను పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడం జరిగింది సిఐ శ్రీనివాసులు ఆయన డ్యూటీ ఆయన చేస్తే ఈ విషయాన్ని డైవర్ట్ చేయడానికి పోలీసు వారి పరిమిషన్ లేని చోట విగ్రహాన్ని వాంటెడ్ గా తెచ్చి కొంతమంది అల్లరి ముకలు గొడవను సృష్టించాలని చూశారని నవాజ్ అన్నారు ఆ సమయంలో మసీదులో నమాజు జరుగుతున్న సమయంలో కనీసము నమాజ్ కు 1500 మంది నమాజ్ లో ఉన్నారని ఆ సమయంలో ఏదైనా సంఘటన జరిగి ఉంటే దానికి ఎవరు బాధ్యత వహించే వారిని నవాజ్ ప్రశ్నించారు.

సిఐ శ్రీనివాసులు ఒక ఐదు నిమిషాలు లేటు చేసి ఉంటే ఎమ్మిగనూరు రణరంగంగా మారేదని నవాజ్ ఆవేదన వ్యక్తం చేశారు సిఐకఠినంగా వ్యవహరించక పోయి ఉంటే పరిస్థితి వేరే లాగా ఉండేదని నవాజ్ అన్నారు ఎమ్మిగనూరు ప్రజలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్న ఇటువంటి ఎమ్మిగనూరు నాశనం కోరే వారి నుండి ఎంత దూరం ఉంటే అంత మంచిదని ఎందుకంటే ఎమ్మిగనూరును రాయలసీమలోనే ఇంత పేరు తెచ్చుకున్న మన ఎమ్మిగనూరును నాశనం చేయాలని చూస్తున్న వారికి త్వరలోనే గుణపాఠం తప్పదని వెనక ఉండి అమాయకులను రెచ్చగొట్టి గొడవలు సృష్టించాలనుకుంటే ఎంతటి వాడైనా వదిలే ప్రసక్తే లేదని ఎందుకంటే చట్టం ముందు అందరూ సమానులే మేధావులారా మౌనంగా ఉన్నారా మీ వరకు వచ్చేవరకు బయటకు రారా మీ బాధ్యత కాదా మానవత్వం లౌకికత్వం ప్రజాస్వామ్యం

పరిరక్షణకు అందరం ముందుండాలని మన ఎమ్మిగనూరు హిందూ ముస్లిం క్రైస్తవుల ఐక్యత ప్రేమ అనురాగాలను పుట్టనిల్లు మన ఎమ్మిగనూరు మతాన్ని చట్టాన్ని స్వేచ్ఛని కాపాడుకుందాం ఇది మన అందరి బాధ్యత అని నవాజ్ అన్నారు ఇటువంటి విషయాల్లో ఎమ్మిగనూరు ముస్లిం మైనార్టీ జేపీసీ ఎప్పుడు ముందుంటుందని నవాజ్ అన్నారు

# శ్రీవారి ఆలయంలో దర్శనం ప్రారంభం

**ముగిసిన చంద్ర గ్రహణం ఉదయం 8.30 నుండి యధావిధిగా అన్నప్రసాద వితరణ**

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 08.**



శ్రీవారి ఆలయంలో సోమవారం ఉదయం 6 గంటల నుండి భక్తులకు దర్శనం ప్రారంభమైంది. ఆదివారం రాత్రి 9.50 నుండి 1.31 గంటల వరకు చంద్ర గ్రహణం ఉన్న కారణంగా ముందుగా నిర్ణయించిన ప్రకారం సాయంత్రం 3.30 గంటలకు ఆలయం తలుపులు మూశారు. దాదాపు 12 గంటల అనంతరం సోమవారం ఉదయం 3 గంటలకు ఆలయ తలుపులు తెరిచారు. ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం, కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.అన్నప్రసాద వితరణ ప్రారంభంచంద్ర గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మూసివేసిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్సును 7.30 గంటలకు తెరిచారు. వంటశాల శుద్ధి అనంతరం ఉదయం 8.30 గంటల నుండి భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభమైంది.

# ఈ ఫుడ్స్ పిల్లలకి పెడితే ఎదుగుదల బాగుంటుందట..



ఎదిగే పిల్లలకి పోషకాహారం చాలా మంచిది. అప్పుడే వారు ఎదుగుదల బాగుంటుంది. అయితే, ఏ వయసులో ఏ ఫుడ్ పెట్టాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

పిల్లలు పెరిగేకొద్దీ వారు ఘనమైన ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ఐదు సంవత్సరాల తర్వాత, వారి ఆహారంలో పిండి పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్స్, పాలు, పాల పదార్థాలు ఇవ్వాలి. పిల్లల బ్రెయిన్‌కి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఎముకలకి కాల్షియం, కూరగాయలు, అన్ని విటమిన్లు, ఖనిజాలు అవసరం. అందుకే వీటిని అందించాలి.

గుడ్లు.. గుడ్డులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ కూడా అందిస్తుంది. గుడ్లు పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సాయపడే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఫ్యాట్ పెరుగుతుందని భయపడాల్సిన అవసరం లేదు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్ గుడ్ల కంటే చెడు కొలెస్ట్రాల్‌ని పెంచుతాయి.

ఇది పిల్లలకి బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పొచ్చు. అయితే, ఏడాది లోపు ఉన్నవారికి గుడ్లు వద్దని డాక్టర్స్ చెబుతుంటారు. అయితే, 2020 అమెరికన్ అకాడమీ ఆఫ్ అలర్జీ ఆస్తమా ఇమ్యునాలజీ పిల్లలకి సాలిడ్ ఫుడ్ ఇచ్చే టైమ్‌లో గుడ్లు ఇవ్వొచ్చు. దీని వల్ల ఫుడ్ అలర్జీలు నివారిస్తాయి.

స్వీట్ పొటాటో.. శిశువుకి 6 నెలల వయస్సు ఉన్నప్పుడు స్వీట్ పొటాటో ఇవ్వొచ్చు. 16 నెలల వయసులో కూడా వారు తినడానికి ఇష్టపడతారు. %ఖూణాూ% ప్రకారం, విటమిన్ ఎ, ఫైబర్, పొటాషియంని తయారు చేయడానికి బాడీకి ఉపయోగపడే బీటా కెరోటిన్, పొటాషియం తగినంతగా తీసుకోవడం వల్ల ఫ్యూచర్‌లో పిల్లలని ఆరోగ్యంగా ఉంచడానికి సాయపడుతుంది. దీనిని ఉడకబెట్టి తినిపించడం మంచిది. ఎముకల్లో బలాన్ని పెంచడంలో సాయపడుతుంది. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ప్రకారం, 8 ఔన్స్ మొత్తం ఆవు పాలలో విటమిన్ ఫాస్పరస్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. 8 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. సంవత్సరంలోపు పిల్లలకు ఆవుపాలు ఇవ్వొద్దు. 2 సంవత్సరాల వయస్సు వరకూ పాలు ఇవ్వడం మంచిది. కానీ, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజుకి 16 ఔన్సుల కంటే తక్కువగా ఉంచండి.పాలు తక్కువ మొత్తంలో ప్రోటీన్స్, తక్కువ స్థాయిలో విటమిన్స్, కాల్షియం, విటమిన్ డి వంటి ఖనిజాలను కూడా అందిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ఇలాంటి ఫుడ్స్ పిల్లలకి పెట్టడం వల్ల పిల్లల ఎదుగుదలకి హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, ఇలాంటి ఫుడ్స్ పెట్టే ముందు డాక్టర్ సలహాతో ఇవ్వడం మంచిది. దీని వల్ల పిల్లలకి ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

# శీతాకాలం దుంప కూరగాయల తింటే..





శీతాకాలం ఇమ్యూనిటీని బలంగా ఉంచుకోవడానికి.. కొన్ని దుంప కూరలు మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ఈ దుంప కూరగాయల తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది, అనారోగ్యాలకు చెక్ పడుతుంది..! దుంప కూరలు అనగానే మనకు ముందుగా బంగాళదుంపే గుర్తొస్తుంది. ఆలానూ కాదు.. దుంప కూరల ఫ్యామిలీలో చాలానే కూరగాలు ఉన్నాయి. దుంప కూరలు అంటే మొక్క అడుగుభాగంలో భూగర్భంలో పెరిగేవి. ఉల్లిపాయలు, సెలెరీ రూట్, బీట్రూట్, క్యారెట్లు, పార్స్నీ, చిలగడదుంపలు, బంగాళదుంపలు ,అల్లం, పసుపు ఈ లిస్టోకి వస్తాయి. దుంపలు భూభాగంలో ఉండి.. మిగిలిన మొక్కకు ఆహారం ఇవ్వడానికి నీరు, పోషకాలు గ్రహిస్తాయి. ఈ దుంప కూరలు మనం తీసుకున్నప్పుడు.. ఆ పోషకాలు మన శరీరానికి అందుతాయి. దుంప కూరల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శీతాకాలం అనారోగ్యాల నుంచి రక్షణ పొందడానికి ఈ కూరగాయలు సహాయపడతాయి. దుంప కూరగాయల్లోని యాంటీఆక్సిడెంట్లు.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శీతాకాలం ఎక్కువగా ఎటాక్ చేసే ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి మనల్ని కాపాడతాయి. శీతాకాలం మన డైట్ ఎలాంటి దుంప కూరలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

క్యారెట్.. క్యారెట్‌లో ఎ, సి, కె, బి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. క్యారెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ కంటి చూపును ప్రోత్సహిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, బీటాకెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మెరిసేలా చేస్తాయి.

చిలగడదుంప.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగుపరుస్తాయి. వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి. దీనిలోని పోషకాలు రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి.

టర్నిప్స్.. టర్నిప్‌లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి. బరువు తగ్గాలనుకునేవారు.. వారి డైట్‌లో ఇవి కచ్చితంగా చేర్చుకోవాలి. పార్స్నిప్స్‌లో ఫైబర్, విటమిన్ సి, కె అధికంగా ఉంటాయి. ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువ సమయం పాటు శక్తినిస్తాయి. ఈ దుంపలో ఐరన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది రక్త హీనత రాకుండా చూస్తుంది. బీట్‌రూట్ రసం చక్కటి డిటాక్స్‌లా పనిచేస్తుంది. కడుపు లోని ఆమ్లాలను క్రమబద్ధీకరించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూస్తుంది.

# ఆయాసం ఎక్కువగా వస్తుందా..?



క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ భారతదేశంలో మరణాలకు రెండవ ప్రధాన కారణం. దేశంలో కనీసం 50 మిలియన్ల మంది ప్రజలను క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ప్రభావితం చేస్తుంది. ఇది ఊపిరితిత్తుల వాయుమార్గాలను (ట్యూబ్స్), ఊపిరితిత్తుల పరేన్నైమా (కణజాలం) ప్రభావితం చేసే వ్యాధి. ఇందులో ఊపిరితిత్తులు మనకు అవసరమైనంత గాలిని లోనికి తీసుకోలేవు. రెండు రకాలు ఉంటుంది.. ఎంఫెసీమా. ఇందులో ఊపిరితిత్తుల లోపలి కణజాలం క్షీణిస్తుంది.

2. క్రానిక్ బ్రాంకైటిస్. ఇందులో శ్వాసమార్గాలు చికాకుకు గురవుతాయి. వాపు లక్షణాలూ కనిపిస్తాయి. సీవోపీడీ బారినపడ్డ చాలామందిలో ఇవి రెండూ కలిసే ఉంటాయి. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ రావడానికి.. స్మోకింగ్ ప్రధాన కారణం. సీవోపీడీ బాధితుల్లో సుమారు 25% మంది పొగతాగనివారే. ఇతరులు వదిలిన పొగను పీల్చటం కూడా సీవోపీడీకి దారితీయొచ్చు. వయసు, లింగ భేదం, చేసే పని, నివసించే చోటు వంటివీ దీనికి కారణాలు కావొచ్చు. ఇది మహిళల్లో, 40 ఏళ్లు పైబడినవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. రసాయనాల పొగలు, దుమ్ము వంటి వాటికి ఎక్కువకాలం ప్రభావితం కావటంతోనూ ముప్పు పెరగొచ్చు. గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివసించేవారి ఊపిరితిత్తుల్లో ఎంఫెసీమా మాదిరి లక్షణాలు కనిపిస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఈ లక్షణాల కనిపిస్తాయ్.. వల్ల వ్యక్తులకు ఊపిరి ఆడకపోవడం, ఊపిరితిత్తుల నుంచి శ్లేష్మం ఎక్కువగా ఉత్పత్తి అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మొదట్లో కాస్త కష్టమైన పనులు (వేగంగా నడవటం వంటివి) చేసినప్పుడు ఆయాసం వస్తుంటుంది. ఆ తర్వాత అలవాటులేని పనులు (మెట్లు ఎక్కటం వంటివి) చేసినప్పుడు శ్వాస కష్టమైపోతుంటుంది. అనంతరం చిన్న చిన్న పనులు, రోజువారీ పనులు (స్నానం, తల దువ్వుకోవటం వంటివి) చేసుకోవాలన్నా ఆయాసం వేధిస్తుంది. చాలామంది వయస్సు మీద పడిన తర్వాత.. సమస్య ఎదురవుతుంది. ఈ లక్షణాలను ఆస్తమాగా అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. సీవోపీడీలో ముఖ్యమైన లక్షణం దగ్గు. కళ్లె కూడా పడుతుంది. నిర్ధరణ.. సీవోపీడీ నిర్ధరణకు ప్రధాన పరీక్ష స్పైరోమెట్రీ. ఇందులో ఒక గొట్టంలోకి గాలిని ఊదాల్సి ఉంటుంది. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం బయటపడుతుంది. కొందరికి ఎక్స్‌రే, స్కానింగ్, రక్త పరీక్షల వంటివీ అవసరమవ్వచ్చు. జబ్బు తీవ్రతను గుర్తించటానికివి ఉపయోగపడతాయి.చికిత్స.. సీవోపీడీని నయం చేసే చికిత్సలేవీ లేవు. కానీ జబ్బు త్వరగా ముదరకుండా చూసుకోవచ్చు. శ్వాస మార్గాలను విప్పార్చే, వాపు ప్రక్రియను తగ్గించే మందులతో శ్వాస తీసుకోవటం తేలికవుతుంది. పనులు హాయిగా చేసుకోవటానికి వీలవుతుంది. సమస్య తీవ్రమైనవారికి ఆక్సిజన్ చికిత్స అవసరం.

# చలిలోనూ చర్మం మెరుస్తుంది

చలికాలంలో చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. కానీ, ఈ టైమ్‌లోనే ఎక్కువ చర్మ సమస్యలు వస్తుంటాయి. అవి రాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి వల్ల చర్మ సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మన చర్మం ముందులా ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో పగుళ్ళు ఏర్పడతాయి. సబ్బుతో క్లీన్ చేసిన వెంటనే తెల్లగా తేలుతుంది. ముఖ్యంగా పెదాలు, అరచేతులు, పాదాల పగుళ్ళు ఏర్పడతాయి. కాబట్టి, చలికాలం మొదలవ్వగానే చర్మ సంరక్షణపై ఎక్కువ కేర్ తీసుకుంటే చర్మ పగుళ్ళు ఉండవు. అందుకోసం చర్మాన్ని కాపాడేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి.





పగిలిన పెదాలు.. చలికాలంలో నీరు ఎక్కువగా తాగాలి. అప్పుడే పెదాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, మీ పెదాల చుట్టూ ఉన్న స్కిన్ డ్రైగా మారి పగిలిపోతుంది. ఇలాంటప్పుడు మీరు లిప్ స్క్రబ్‌లా వాడాలి. తర్వాత కావాలంటే లిప్‌స్టిక్ వేసుకోవచ్చు. స్క్రబ్ చేయకుండా లిప్‌స్టిక్ వేస్తే పెదాల దెబ్బతింటాయి. చలికాలంలో ముఖం డ్రైగా మారి మృతకణాలు పెరుగుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే మాయిశ్చరైజర్‌ని రెగ్యులర్‌గా అప్లై చేయాలి. మీ చర్మ రకాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ మాయిశ్చరైజర్‌ని వాడితే మీ చర్మం హైడ్రేటేడ్‌గా ఉండి పొడిగా మారదు. మిగతా సమయాల్లో కంటే ఈ టైమ్‌లో చాలా మంది వేడి నీటితో స్నానం చేస్తారు. కానీ, ఇలా ఎక్కువగా చలి నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారడమే కాకుండా చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని. ఎందుకంటే, వేడి నీరు సహజ సిద్ధమైన నూనెని తగ్గిస్తుంది. దీని వల్ల చర్మంలో తేమ స్థాయి మునుపటిలా ఉండదు. ఇది మీ చర్మాన్ని కఠినంగా మారుస్తుందని చెప్పొచ్చు. చలికాలంలో మీ ముఖం, చేతులు మాత్రమే కాకుండా అరచేతులపై ఉన్న చర్మం కూడా ఊడిపోతుంది. ముఖ్యంగా కొంతమందికి అరచేతి చర్మం ముడతలు పడుతుంది. కాబట్టి, మీ చర్మాన్ని మృదువుగా ఉంచేందుకు హ్యాండ్ క్రీమ్ అప్లై చేయండి. ఇందుకోసం స్కిన్ స్పెషలిస్ట్‌ని కన్సల్ట్ చేయాలి. మాయిశ్చరైజర్.. చలికాలంలో చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీకు మాయిశ్చరైజర్ కూడా అవసరమే. కాబట్టి స్నానం చేసిన తర్వాత, ఫేస్ వాష్ వాడాక చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం మర్చిపోవద్దు. మీ చేతులని టవల్‌తో క్లీన్ చేయండి. తర్వాత ఫేస్ సీరమ్, మాయిశ్చరైజర్, బాడీ లోషన్ రాయాలి.

# మైక్రోవేవ్‌లో వేడి కూడా చేయెద్దు



ఈ రోజుల్లో మైక్రోవేవ్ అవెన్ దాదాపు అందరి ఇంట్లోనూ ఉంటుంది. ఫుడ్ వేడి చేయడానికి, బేకింగ్, గ్రిల్ చేయడానికి, కొన్ని ఫుడ్స్ వండటానికి దీన్ని వాడుతుంటారు. మైక్రోవేవ్ అవెన్ వంట చాలా ఈజీగా అయిపోతుంది, మన టైమ్ కూడా సేవ్ చేస్తుంది. దీంతో చాలా మంది దీన్ని వాడుతున్నారు. అయితే, కొన్ని రకాల ఫుడ్స్ మైక్రోవేవ్ అవెన్‌లో వండకూడదని నిపుణులు అంటున్నారు. ఫ్రీజ్ చేసిన మాంసం.. మనలో చాలామంది మాంసాహారాన్ని ఫ్రీజర్‌లో స్టోర్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఇలాంటి చల్లటి పదార్థాల్ని అవెన్‌లో పెట్టి వేడిచేసుకోవడం, వండుకోవడం.. వంటివి చేస్తే అవి పదార్థాన్ని సమానంగా వేడి చేయలేవు. అక్కడక్కడా చల్లదనం అలాగే ఉండిపోతుంది. ఆ ప్రదేశంలో బ్యాక్టీరియా వృద్ధి చెందు తుంది. ఇది అనారోగ్యాల ముప్పును పెంచుతుంది. అలాగని గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మాంసాహారాన్ని అవెన్ కంటే స్టౌ మీదే వండుకోవడం వల్ల అందులోని పోషకాలు అంతగా తగ్గవని నిపుణులు అంటున్నారు.





అన్నం వండొద్దు.. అవెన్‌లో అన్నాన్ని వండితే.. అందులోని అనే బ్యాక్టీరియా అన్నాన్ని విషపూరితం చేసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీని కారణంగా.. అజీర్తి, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. మిగిలిపోయిన అన్నాన్ని కూడా మైక్రోవేవ్‌లో వేడి చేయడం మంచిది కాదని నిపుణులు అంటున్నారు.




ప్రాసెస్ చేసిన మంసం. ప్రాసెస్ చేసిన మాంసం మైక్రోవేవ్ అవెన్ రేడియేషన్‌కి గురైనప్పుడు కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్ ప్రొడక్ట్స్ గా రూపాంతరం చెందుతుంది. ఈ తరహా కొవ్వులు కరొనరీ ఆర్టరీ డిసీజ్ కు దారితీస్తాయి. దీంతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పుట్టగొడుగులు వద్దు.. పుట్టగొడుగలను మైక్రోవేవ్‌లో వండినా, ఉడికించినా, వేడి చేసినా దానిలో పోషకాలు నాశనం అవుతాయి. మైక్రోవేవ్‌లోని ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్ కారణంగా పుట్టగొడుగుల్లోని పోషకాలు పోతాయి. కోడిగుడ్లను తక్కువ సమయంలో ఉడికించడానికి కొంతమంది అవెన్ వాడుతుంటారు. మైక్రోవేవ్‌లో గుడ్లను ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికిస్తారు. ఇలా చేస్తే.. అందులోని కీలక పోషకాలు పోతాయి.

# గొడవలు రావడానికి ఇవే 4 ప్రధాన కారణాలు..









కపుల్స్ మధ్య చిన్నా, పెద్ద గొడవలు అవుతూనే ఉంటాయి. వీటిని ఎలా సాల్వ్ చేయాలో ముందు నుంచే ఆలోచించాలి. లేకపోతే ఈ గొడవలే చినికి చినికి గాలివానలా మారి విడాకుల వరకూ వెళ్తున్నాయి. అలా కాకుండా ఉండాలంటే వచ్చే సమస్యలు ఏంటి? వాటిని ఎలా పరిష్కరించాలో తెలుసుకుందాం. మాటలనడం.. గొడవలు అయినప్పుడు ఒకరినొకరు మాటలనుకోవడం చాలా కామన్. ఒకరు అంటుంటే మరొకరు ఆ మాటలు తీసుకోకుండా మరికొన్ని అంటారు. ఇవన్నీ అగ్గి రాజేసినట్టు గొడవ పెద్దదవ్వడానికి కారణమవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఒకరు మాటలన్నప్పుడు మౌనంగా ఉండడం, వాదన తగ్గించడం మంచిది. అర్థం చేసుకోకపోవడం.. చాలా గొడవలకి కారణం అర్థం చేసుకోకపోవడం. భార్య ఏం ఆలోచిస్తుందో భర్త ఆలోచించడు. భర్త ఏమనుకుంటున్నాడో భార్య ఆలోచించదు. దీంతో ఇద్దరి ఆలోచనలు వేరు. అది అర్థం కాకనే గొడవలు జరుగుతాయి. కాబట్టి, ఎదుటివారు ఏం చెబుతున్నారో అర్థం చేసుకవడం ముఖ్యం. పోల్చడం.. ఇది కూడా గొడవలకి పెద్ద కారణమే. దంపతుల్లో ఎవరో ఒకరు తమ పార్టనర్‌ని పొరుగువారితో పోల్చడం మంచిది. ప్రతి ఒక్కరూ కూడా ప్రత్యేకమే. ప్రతి ఒక్కరిలో ఒక్కో రకమైన లక్షణాలు ఉంటాయని గ్రహించి ముందుగా ఒకరినొకరు పోల్చుకోవడం మానేయండి. బ్లాక్ మెయిలింగ్.. బ్లాక్ మెయిలింగ్ కూడా సంబంధాల్లో చిచ్చుపెట్టడానికి ప్రధాన కారణం. అది ప్రేమైనా ఏ రకమైనా బంధమైనా బ్లాక్ మెయిల్ చేయడం వల్ల రిలేషన్ షిప్‌లో గొడవలకి ప్రధాన కారణం. కాబట్టి, ఎప్పుడు కూడా అలా కాకుండా ప్రేమగా ట్రీట్ చేయడం మంచిది.

# లోపభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయ్

**కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి**

**సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టీకరణ**




కాంక్లేవ్‌లో ప్రసంగిస్తున్న జస్టిస్ ఎన్.వి.రమణ

దిల్లీ: తొందరపాటుతో చేస్తున్న లోపభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అభిప్రాయపడ్డారు. చట్టాలను లోపరహితంగా తీర్చిదిద్దడానికి భాగస్వాములందరితో సంప్రదించాలని సూచించారు. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో ఈ కసరత్తు తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'క్షేత్రస్థాయి వాస్తవాలు, రాజ్యాంగ సవరణలు, చట్టాల ప్రభావాలను ఎప్పటికప్పుడు అంచనా వేయాల్సి ఉంది. చట్టాలు అమల్లోకి వచ్చిన దశాబ్దాల తర్వాతైనా ఏ సవరణలు నిజంగా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చాయన్న అంశాన్ని నిపుణులు, మేధావులు విశ్లేషించాలి.

దీనిద్వారా ఆ మార్పులు కేవలం లాంఛనప్రాయంగానే ఉన్నాయా.. వ్యవస్థ ఉద్దేశాన్ని నెరవేర్చాయా.. వాటిని తదుపరి సవరించాల్సిన అవసరం ఉందా.. అని నిర్ధారించుకోవాల్సి ఉంది' అని అభిప్రాయపడ్డారు. తమిళనాడులోని కట్టన్‌కులత్తూర్‌లో ఉన్న ఎస్ఆర్ఎం స్కూల్ ఆఫ్ లాలో శనివారం 'లెక్స్‌పోజియం 2025- ద క్రాడిల్ ఫర్ ఫ్యూచర్ జ్యూరిస్ట్స్' పేరుతో నిర్వహించిన జాతీయ కాంక్లేవ్‌లో ఆయన కీలకోపన్యాసం చేశారు. ఈ కాంక్లేవ్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్, సీనియర్ న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వి పాల్గొన్నారు.

**మౌలిక వసతుల బాధ్యత ప్రభుత్వాలదే..**

న్యాయ వ్యవస్థలో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజల అవసరాలను తీర్చేలా కోర్టులను మలచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టం చేశారు. 'సకాలంలో ఖాళీలను భర్తీ చేసి, ప్రాసిక్యూటర్లను నియమించడంపైనే న్యాయ వ్యవస్థ సమర్థత ఆధారపడి ఉంటుంది. మనం ఇప్పుడు పరిపాలనా జోక్యం అతిగా ఉన్న కాలంలో నివసిస్తున్నాం. పేలవంగా రూపొందించిన అతి నిబంధనలు ఎక్కువ వివాదాలను సృష్టిస్తున్నాయి. ఈ సంస్కృతే కేసుల పెండింగ్ భారాన్ని పెంచుతోంది. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి. లేదంటే ప్రజలకు కోర్టులను ఆశ్రయించడం మినహా మరో గత్యంతరం ఉండదు' అని పేర్కొన్నారు.


**ప్రాసిక్యూషన్లకు స్వతంత్రత కల్పించాలి**

'ప్రస్తుత నేర న్యాయ వ్యవస్థలో విచారణ ప్రక్రియే శిక్షగా మారింది. దీన్ని సరిదిద్దడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నుంచే సంస్కరణలు మొదలుపెట్టాలి. వారికి సంపూర్ణ స్వతంత్రతనిచ్చి కోర్టులకే జవాబుదారీగా ఉండేలా చూడాలి. తప్పులకు పోలీసులనూ జవాబుదారీ చేయాలి. లేదంటే తప్పుగా, నిదానంగా జరిగే దర్యాప్తులు అమాయక ప్రజల అనవసర నిర్బంధానికి దారితీస్తాయి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో గాంధీ, నెహ్రూ, అంబేడ్కర్, టంగుటూరి ప్రకాశం, పటేల్, సి.రాజగోపాలాచారి.. వలస పాలకుల అన్యాయానికి వ్యతిరేకంగా దేశాన్ని జాగృతం చేశారు. న్యాయవాదులైన వీరంతా దేశం కోసం నిర్వహించిన పోరాటంలో తమ స్వేచ్ఛను త్యాగం చేశారు.

స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ రచన, శాసన వ్యవస్థల రూపకల్పనలోనూ న్యాయవాదులు కీలకపాత్ర పోషించారు. న్యాయ వ్యవస్థపై ఉన్న గురుతర బాధ్యతను వారి వారసత్వం గుర్తు చేస్తోంది. కానీ ప్రస్తుత రోజుల్లో శాసన వ్యవస్థలోకి కొద్దిమంది న్యాయవాదులే ప్రవేశిస్తున్నారు. ప్రస్తుతం ఎదుటివారి దురదృష్టాన్ని లాభదాయకంగా మార్చుకుంటున్నారన్న విమర్శలు ఎదురవుతున్నాయి. ఫీజు కోసం వాళ్లు ఒక కారణాన్ని సృష్టిస్తారని.. ఎంత చెడులోనైనా మెరిట్స్‌ను, ఎంత మంచిలోనైనా లోపాలను చూపుతారని, 5 రూకలు ఈ రోజు నేరస్థుణ్ని సృష్టిస్తే.. పది రూకలు రేపు వారి మరకను చెరిపేస్తాయన్న నానుడి ఉంది. న్యాయవాదులు ఆర్థిక ప్రయోజనాలకు అతీతంగా పనిచేయాలి' అని జస్టిస్ ఎన్.వి.రమణ సూచించారు.

**వైవిధ్యానికి ప్రాధాన్యమివ్వాలి**

'ధర్మాసనాల్లో వైవిధ్యం, సమ్మిళితం ఉండాలి. 75 ఏళ్ల సుప్రీంకోర్టు చరిత్రలో ఇప్పటివరకూ 11 మంది మహిళలే న్యాయమూర్తులు కాగలిగారు. మన వ్యవస్థలు మన సామాజిక స్వరూపాన్ని ప్రతిబింబించాలి. మనకు గొప్ప రాజ్యాంగం ఉన్నా రాజ్యాంగ వ్యవస్థ సమర్థంగా పనిచేయడం లేదు. దాన్ని సరిగా అమలు చేసేలా కృషి చేసి... రాజ్యాంగం లక్ష్యాలను నెరవేర్చేందుకు ప్రయత్నించాలి' అని జస్టిస్ ఎన్.వి.రమణ పిలుపునిచ్చారు.



# గురుకులాల ఖ్యాతి దిగజారింది

హైదరాబాద్: ఉపాధ్యాయ దినోత్సవం నాడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదని, ముందు ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి దిగజారిందని హరీశ్ ఆరోపించారు. "కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ దీనస్థితికి చేరింది. విష జ్వరాలు, పాము, ఎలుక, కుక్క కాట్లు, కలుషితాహారంతో విద్యార్థులు ఆసుపత్రుల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. అందులో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెండు నెలల నుంచి జీతాలివ్వని దుస్థితి. ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించాలి. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయి. గాడితప్పిన గురుకుల విద్యావ్యవస్థపై శ్రద్ధ వహించి, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు..



ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య యుద్ధం ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. గురువారం రోజే ఇజ్రాయెల్.. గాజాపై వైమానిక దాడి చేయగా అనేక మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. అయితే తాజాగా మరోసారి ఇజ్రాయెల్ దాడి చేసింది. ఈ ఘటనలో 30 మంది పాలస్తీనా పౌరులు చనిపోయారు. అలాగే మరో 50 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మంరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఇజ్రాయెల్ దేశానికి హమాస్ మిలిటెంట్ గ్రూపునకు మధ్య యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో అమాయకులైన పాలస్తీనా ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఏమాత్రం గ్యాప్ ఇవ్వకుండా ఇజ్రాయెల్ నిత్యం వైమానికి దాడులు, బాంబు దాడులతో రెచ్చిపోతుంది. అయితే గురువారమే గాజాపై వైమానికి దాడులు జరిపిన ఇజ్రాయెల్.. తాజాగా మరోసారి గాజాలోని పోస్టాఫీసు లక్ష్యంగా దాడికి పాల్పడింది. అయితే ఈ ఘటనలో మొత్తం 30 మంది పాలస్తీనా పౌరులు మృతి చెందగా, 50 మంది గాయపడ్డారు. గురువారం జరిగిన దాడిలో మృతుల సంఖ్య 66కు చేరుకుంది.

అలాగే మంగళవారం రోజు అర్ధరాత్రి ఇజ్రాయెల్ సరిహద్దులోని బీట్ లాహియాలో దాడులు జరగ్గా.. ప్రజలు స్థానభ్రంశం అయ్యారు. ఈక్రమంలో ఆయా ప్రజలు ఆశ్రయం పొందుతున్న ఓ ఇంటిపై కూడా దాడి జరగ్గా.. 19 మంది చనిపోయారు. అందులో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది ఉండడం గమనార్హం. మరోవైపు సెంట్రల్ గాజాలోని ఓ శరణార్థి శిబిరంపై దాడి జరగగా.. ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. 2023 అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడిలో దాదాపు 12 వందల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అంతేకాకుండా 251 మందిని మిలిటెంట్ సంస్థ బందీలుగా చేసుకుంది. ఇక అప్పటి నుంచి ఇజ్రాయెల్ ప్రతీకార చర్యగా హమాస్‌పై దాడులు చేస్తూనే వస్తోంది. ముఖ్యంగా గాజా లక్ష్యంగా అక్కడి ప్రాంత ప్రజలను ఇళ్ల నుంచి తరిమేసింది. దాదాపుగా 2.3 మిలియన్ల మంది దీని వల్ల నిరాశ్రయులు అయినట్లు తెలుస్తోంది. ఇళ్ల కోల్పోయిన పాలస్తీనియన్లంతా శరణార్థులుగా మారి పలు శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. ఆ విషయం గుర్తించిన ఇజ్రాయెల్ శరణార్థుల శిబిరాలపై కూడా విస్తృతంగా దాడులు చేయడం ప్రారంభించింది. ఈక్రమంలోనే ప్రతినిత్యం వైమానిక, బాంబు దాడులు చేస్తూ రెచ్చిపోతుంది. ఇజ్రాయెల్ దాడులతో ప్రతినిత్యం పదుల సంఖ్యలో పాలస్తీనా పౌరులు చనిపోతున్నారు. ఇప్పటి వరకు టైల్‌అవీవ్ దాడులతో మొత్తం 44 వేల 800 మంది పాలస్తీనియన్లు చనిపోయారని అక్కడ ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్ చేస్తున్న వరుస దాడులతో గాజా రక్తంతో నిండిపోతుంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా బాంబులు, వైమానిక దాడులు జరుగుతుండగా.. అక్కడి ప్రజలంతా ప్రాణాలు అరచేత పట్టుకుని బతుకున్నారు. ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య యుద్ధం ఆగితేనే అమాయక పాలస్తీనా ప్రజలు ప్రాణాలతో ఉంటారు. లేదంటూ మరికొన్ని వేల మంది ప్రాణాలు పోగొట్టుకునే అవకాశం ఉంది.

# తల్లిని ప్రేమకు దూరమైన రెండేళ్ల బాలుడి కథ ఇది!

కనిపించిన గన్ను చేతిలోకి తీసుకొని ఆట ఆడుతున్నాననుకున్నాడు ఓ రెండేళ్ల బాలుడు. కానీ అది లోడ్ చేసి ఉన్న నిజమైన గన్. అది తెలియని బాలుడు తల్లిని కాల్చగా.. ఆమె చనిపోయింది. తల్లి మృతితో రెండేళ్ల బాలుడితో పాటు మరో 8 నెలల బాలుడు తల్లి ప్రేమకు దూరం అయ్యారు. అయితే పిల్లలు ఉన్న చోట గన్ లోడ్ చేసి పెట్టింది ఎవరు, ఈ కేసులో నిందితులుగా పోలీసులు ఎవరిని అరెస్ట్ చేశారో మనం ఇప్పుడు తెలుసుకుందాం.



చిన్న పిల్లలకు అందులోనూ మగ పిల్లలకు గన్ బొమ్మలు అంటే చాలా ఇష్టం. వాటిని చేతుల్లోకి తీసుకుని కాల్చేస్తున్నట్లు నటిస్తే.. వాళ్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చనిపోయినట్లు నటిస్తుండడం మనం చాలా సార్లే చూసి ఉంటాం. అయితే అమెరికాకు చెందిన ఓ బాలుడు కూడా కనిపించిన గన్ తీసుకుని తల్లికి గురి పెట్టాడు. కాల్చాడు కూడా. అయితే ఆ తల్లి కూడా ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయింది.

అయితే బాలుడు ఎప్పటిలాగే తల్లి నటిస్తుందనుకుని దగ్గరకు వెళ్లాడు. అమ్మా, అమ్మా అని పిలుస్తూ పిలవసాగాడు. కానీ ఆమె ఎంతకూ లేవలేదు. దీంతో గట్టిగా ఏడవడం ప్రారంభించాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు తల్లి దగ్గరకు వచ్చారు. రక్తపుమడుగులో పడి ఉండడం చూసి వెంటనే అంబులెన్సుకు ఫోన్ చేశారు. అయితే చికిత్స పొందతూ ఆ తల్లి మృతి చెందగా.. రెండేళ్ల బాలుడు సహా 8 నెలల బాబు తల్లి ప్రేమకు దూరం అయ్యారు.

అమెరికాలోని కాలిఫోర్నియాలో నివాసం ఉంటున్న 22 ఏళ్ల జెసిన్యా మినాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అందులో ఒకరికి రెండేళ్లు కాగా.. మరో బాబుకు 8 నెలల వయసు. అయితే భర్తతో విడాకులు తీసుకున్న ఆమె ప్రస్తుతం 18 ఏళ్ల ప్రియుడు ఆండ్రూ సాంచెస్‌తో కలిసి జీవనం సాగిస్తుంది. అలాగే పిల్లలిద్దరినీ తనే చూసుకుంటోంది. అయితే ఆండ్రూ వద్ద గన్ ఉంది. అతడు చూసుకోకుండా దాన్ని లోడ్ చేసి పెట్టాడు. ఆ గన్ చూసిన రెండేళ్ల బాలుడు బొమ్మ గన్ అనుకున్నాడు. దాన్ని పట్టుకుని ఆడుకునే ప్రయత్నం చేశాడు.

ఈ క్రమంలోనే తల్లిని కాల్చాడు. అయితే నిజమైన గన్ కావడం అందులోనూ అప్పటికే లోడ్ చేసి ఉండడంతో బుల్లెట్ జెసిన్యా మినా ఛాతిలోకి దూసుకెళ్లింది. బాబు ఏడుపు, గన్ చప్పుడుతో ఆండ్రూ వెంటనే విషయాన్ని గమనించాడు. బాబు వద్ద నుంచి గన్ లాక్కొని, అనంతరం ఆమెను ఆస్పత్రికి తీసుకువెళ్లాడు. చికిత్స పొందుతూ మినా మృతి చెందింది. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు.

రెండేళ్ల పిల్లాడు కాల్చడం వల్లే మినా చనిపోయినట్లు తెలుసుకున్నారు. అయితే గన్ లోడ్ చేసి పిల్లల ఉన్న చోట పెట్టినందుకు.. ఆండ్రూను అరెస్ట్ చేశారు. అలాగే గన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. తల్లి మృతితో పాటు ఆమె ప్రియుడు అరెస్ట్ కాగా.. లోకం తెలియని ఇద్దరు పసివాళ్లు అనాథలు అయ్యారు.

# రీల్స్ కోసం ఫోజులు..

ప్రస్తుత డిజిటల్ యుగంలో చాలా మందికి రీల్స్ పిచ్చి పీక్స్‌కి చేరింది. సోషల్ మీడియాలో ఎలాగైనా సెలబ్రిటీ అయిపోవాలని.. తమ వీడియోలు, ఫోటోలు వైరల్ అయి.. వీలైనన్ని లైక్స్, వ్యూస్ సంపాదించేందుకు ఎవరికి తోచిన ప్రయత్నం వారు చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు హద్దులు మీరి ప్రాణాలను ఫణంగా పెడుతున్నారు. ఈ క్రమంలో ప్రాణాలను సైతం రిస్క్‌లో పెట్టి రీల్స్ చేస్తున్నారు. అలాంటి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వెనక్కి తగ్గడం లేదు. ప్రస్తుతం అలాంటి వీడియో కోసం ప్రయత్నించి ఓ యువతి రైలు నుంచి జారిపడింది. సోషల్ మీడియాలో లైక్‌లు, కామెంట్లు, షేర్ల కోసం రీల్స్, సెల్ఫీలు, వీడియోలు దిగుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఇటువంటి ఘటనలు సాధారణంగా మారిపోయాయి. తరుచూ ఏదో ఒకచోట ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. తాజాగా, చైనాకు చెందిన ఓ యువతి... రీల్స్ కోసం ప్రమాద కరంగా వీడియోకు ఫోజులిచ్చి రైల్లో నుంచి పడిపోయింది. అయితే, స్నేహితులు సకాలంలో స్పందించి ఆమెను ఆసుపత్రికి చేరడంతో ప్రాణాపాయం తప్పింది. గతవారం శ్రీలంకలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళ్తే.. చైనాకు చెందిన ఓ యువతి.. తన స్నేహితులతో కలిసి విహారయాత్ర కోసం ఇటీవల శ్రీలంక వెళ్లింది. అక్కడి పర్యాటక ప్రాంతంలో రైలు ఎక్కి... బోగి తలుపు వద్ద ప్రమాదకరంగా నిలబడి వీడియో తీసుకుంటోంది. ఈ క్రమంలో చెట్ల కొమ్మలు తగిలి ఆమె రైల్లోంచి పడిపోయింది. ఈ విషయం గమనించిన ఆమె స్నేహితులు.. తర్వాత వచ్చిన స్టేషన్‌లో దిగి ఘటనా స్థలానికి చేరుకుని గాయాలతో ఉన్న ఆ యువతిని ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. యువతి స్వల్ప గాయాలతో బయటపడినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. అయితే, రైలు ప్రయాణించేట ప్పుడు ఇలా ప్రవర్తించవద్దని సూచించారు.

రైలు నుంచి పడిపోయినప్పుడు చెట్టు కొమ్మల మధ్య ఇరుక్కు మెల్లగా కిందకు జారడంతో పెను ప్రమాదం నుంచి తప్పించుకుంది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. రీల్స్ కోసం ఇలాంటి పిచ్చి పనులు చేయడం ఏంటి? అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెట్టు కొమ్మల వల్లే ప్రాణాలు దక్కాయని, కొంచెమైనా ఆలోచన ఉండాలని కామెంట్లు చేస్తున్నారు. అయితే, ఇలా ప్రమాదకరంగా యువత రీల్స్ చేయడం ఇదే మొదటిసారి కాదు. కొద్ది నెలల కిందట ఓ మహిళ.. చెంకలో బిడ్డతో దిగుడు బావి గోడ అంచున కూర్చుని రీల్స్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. ఈ వీడియోను చూసినవారంతా ఆమె తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హెచ్-1బీ వీసా లిమిట్‌పై అప్‌డేట్..

భారతీయులు సహా పలు దేశాలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగార్థులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసే హెచ్-1బీ వీసాలకు సంబంధించి అగ్రరాజ్యం అమెరికా కీలక అప్‌డేట్ ఇచ్చింది. 2025 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన వీసాల కోసం తగినన్ని దరఖాస్తులు (పిటిషన్లు) వచ్చినట్లు అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ విభాగం డిసెంబరు 4న వెల్లడించింది. హెచ్-1బీ పొందని పిటిషనర్లకు మరికొన్ని రోజుల్లో ఆన్‌లైన్‌లో సమాచారం అందిస్తామని తెలిపింది. వీటిని పంపడం పూర్తైన తర్వాత.. ఎంపిక కాని వారికి స్టేటస్ మెసేజ్‌ను ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేసింది. "2025 ఆర్థిక సంవత్సరానికి హెచ్-1బీ వీసా పిటిషన్ దాఖలు ప్రక్రియ జూన్ 30, 2024తోనే ముగిసింది.. అయితే, 30వ తేదీ ఆదివారం కావడంతో జులై 1న దాఖలైన పిటిషన్లను కూడా గడువులోగా చేసినట్లుగానే పరిగణిస్తాం.. కానీ, వీసా పరిమితి నుంచి మినహాయింపు కలిగిన పిటిషన్ల స్వీకరణ, పరిశీలన కొనసాగుతుంది.. ముఖ్యంగా హెచ్-1బీ వీసాతో అమెరికాలో పనిచేస్తున్న నిపుణుల ఉద్యోగ నిబంధనలు, సంస్థ మార్పు వంటి తదితర కారణాలతో దాఖలు చేసే పిటిషన్ల స్వీకరణ కొనసాగుతుంది" అని యూఎస్‌సీఐఎస్ పేర్కొంది. మార్చి 6న హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమై... దానిని మార్చి 25 వరకు ఉంటుందని యూఎస్‌సీఐఎస్ ఈ ఏడాది ఆరంభంలో ప్రకటించింది. తర్వాత దానిని మళ్లీ పొడిగించింది. "ప్రస్తుత వీసా ఉద్యోగి అమెరికాలో ఉండగలిగే సమయాన్ని పొడిగింపునకు దాఖలు చేసిన పిటిషన్‌లను మేము ఆమోదించి, ప్రాసెస్ చేయడం కొనసాగిస్తాం" అని తెలిపింది. అంతర్జాతీయ, విదేశీ వృత్తి నిపుణుల సేవలను వినియోగించుకోవాలని భావించే అమెరికా కంపెనీలు తాత్కాలికంగా వీసాలను స్పాన్సర్ చేస్తుంటాయి. ఇందుకోసం ఏటా 85 వేల హెచ్-1బీ వీసాలను అమెరికా జారీ చేస్తుంది. ఇందులో 65 వేలు రెగ్యులర్ క్యాప్ కింద కాగా.. మరో 20 వేల వీసాలను తమ దేశంలో అడ్వాన్స్ డిగ్రీలు చేసిన వారికి మాత్రమే ఇస్తుంది. హెచ్-1బీ వీసాలు ఎక్కువగా పొందుతున్నవారిలో భారతీయులు ఉన్నారు.అయితే, గూగుల్, ఇన్ఫోసిస్, అమెజాన్, ఐబీఎం వంటి దిగ్గజ సంస్థలు 2023 అక్టోబరు 1 నుంచి 2024 సెప్టెంబరు 30 మధ్య ఈ వీసాలను ఇటీవల తగ్గించుకుంటున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.



# మహిళలకు బెస్ట్ ఛాయిస్..

మహిళల కోసం స్పెషల్ క్రెడిట్ కార్డును ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ భరోడా లాంచ్ చేసింది. తియారా పేరిత ఈ కొత్త క్రెడిట్ కార్డులను అందిస్తోంది. దీని ద్వారా మహిళలకు బ్రాండ్ వోచర్లతో పాటుగా ఓటీటీ ప్రయోజనాలనూ అందిస్తోంది. మరి ఈ తియారా క్రెడిట్ కార్డు వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం.

ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా అనుబంధ సంస్థ బీఓబీ కార్డ్ లిమిటెడ్ సరికొత్త క్రెడిట్ కార్డును లాంచ్ చేసింది. మహిళల కోసం ప్రత్యేకంగా ఈ కార్డును రూపొందించింది. తియారా క్రెడిట్ కార్డు పేరిట ఈ కార్డును అందుబాటులోకి తెచ్చింది. ఈ కార్డు ద్వారా ట్రావెల్, డైనింగ్, లైఫ్ స్టైల్ కేటగిరీల్లో పలు ప్రయోజనాలతో పాటుగా రివార్డు పాయింట్లూ ఇస్తోంది. అంతే కాదు రూపే నెట్‌వర్క్ పై ఈ క్రెడిట్ కార్డు పని చేయనుంది. అంటే యూపీఐ సేవలనూ వినియోగించుకునే అవకాశం కార్డు యూజర్లు ఉంటుంది.

తియారా క్రెడిట్ కార్డు తీసుకున్న మహిళలు మింత్రా, ఫ్లిప్ కార్ట్, నైకా, లాక్మే సలోన్, అర్బన్ కంపెనీలకు చెందిన వోచర్లు ఉచితంగా పొందుతారు. అమెజాన్ ప్రైమ్, డిస్నీ హాట్ స్టార్, గానా ప్లస్ వాటిల్లో ఫ్రీ మెంబర్ షిప్ సైతం లభిస్తుంది. సినిమా టికెట్ల బుకింగ్ పైన రాయితీ లభిస్తుంది. మొత్తంగా వోచర్లు, మెంబర్‌షిప్‌ల కలిపి రూ.31 వేల ప్రయోజనాలు అందిస్తున్నామని బీఓబీ కార్డ్ లిమిటెడ్ తెలిపింది.

తియారా క్రెడిట్ కార్డు పొందాలంటే జాయినింగ్ ఫీ రూ.2499 ప్లస్ జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. వార్షిక రుసుము సైతం ఇంతే మొత్తం కట్టాలి. కార్డు పొందిన 60 రోజుల్లో రూ.25 వేలు విలువైన ట్రాన్సాక్షన్లు చేస్తే జాయినింగ్ ఫీ వాపస్ ఇస్తారు. ఏడాదిలో రూ.2.50 లక్షలు ఖర్చు చేస్తే వార్షిక రుసుము సైతం రద్దవుతుంది. ఈ కార్డు ద్వారా ట్రావెల్, డైనింగ్, ఇంటర్నేషనల్ కొనుగోళ్లపై ప్రతి రూ.100కు 15 రివార్డ్ పాయింట్లు వస్తాయి. ఇతర ట్రాన్సాక్షన్లకు అయితే ప్రతి రూ.100కు 3 రివార్డ్ పాయింట్లు లభిస్తాయి.

ప్రతి బిల్లింగ్ సైకిల్‌లో రూ.500 వరకు యూపీఐ పేమెంట్లకు మాత్రమే రివార్డ్స్ లభిస్తాయి. ప్రతి త్రైమాసికంలో రూ.500 విలువైన నైకా, ఫ్లిప్ కార్ట్, మింత్రా డిస్కౌంట్ వోచర్లు లభిస్తాయి. ఇక రూ.1500 విలువ చేసే లాక్మే సలోన్ వోచర్ ఉచితంగా లభిస్తుంది. అమెజాన్ ప్రైమ్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్, గానా ప్లస్ వార్షిక సబ్‌స్క్రిప్షన్ ఫ్రీగా లభిస్తుంది. బుక్ మై షోలో సినిమా టెకిట్లు బుకింగ్ చేస్తే రూ.250 డిస్కౌంట్ వస్తుంది. ఇది ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉంటుంది. ఏడాదిలో 3 నెలల పాటు స్విగ్గీ వన్ మెంబర్ షిప్ ఉంటుంది.



# బీసీ రిజర్వేషన్లపై కేంద్రం దిగి వచ్చేలా సభ.

ప్రతి పక్షాల భరతం పట్టేందుకు 15న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ.

దేవుడి పేరు చెప్పుకుని ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళు బీజేపీ నేతలు.

బండి సంజయ్ ఉదయం లేస్తే దేవుళ్ళ చుట్టూ తిరిగి ఓట్లు అడుక్కుంటారు.

లిక్కర్ రాణిగా నిజామాబాద్ కి కవిత చెడ్డ పేరు తీసుకొచ్చారు

వాటాల పంపకాల్లో తేడాల వల్లే కేసిఆర్ కుటుంబంలో కొట్లాట.

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు.

**నిజాయితీ, నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు: మంత్రి సీతక్క**

నీతి, నిజాయితితో, నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. రాష్టం పంపిన బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకుంటూ రాజకీయం చేస్తుందన్నారు. కులగణనలలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనలేదన్నారు. సోషల్ ఇంజనీర్, సోషల్ జస్టిస్ జరగాలని బీసీలకు పదవుల పంపకం చేశామని, బీసీలంతా కంకనబద్ధులై కామారెడ్డి సభకు తరలిరావాలని కోరారు.

**కామారెడ్డి:** బీసీ రిజర్వేషన్లపై కేంద్రం దిగి వచ్చేలా, ప్రతి పక్షాల భరతం పట్టేందుకు 15న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ నిర్వహిస్తాం అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. దేవుడి పేరు చెప్పుకుని ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళు బీజేపీ నేతలనీ, వాటాల పంపకాల్లో తేడాల వల్లే కేసిఆర్ కుటుంబంలో కొట్లాట అని మహేష్ కుమార్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈనెల 15వ తేదీన కామారెడ్డి వేదికగా జరగనున్న బహిరంగ సభ సన్నాహక సమావేశం ఆదివారం పట్టణంలో నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్ పాల్గొన్నారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతిపక్షాల భరతం పట్టే వేదికగా ఈ సభ నిలుస్తుందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, కామారెడ్డి సభ ద్వారా కేంద్రం దిగి రాక తప్పదని ఆయన హెచ్చరించారు. మోదీ, అమిత్ షాలకు కనువిప్పు కలిగించేలా ఈ సభ జరగబోతోందని పేర్కొన్నారు. బీజేపీ నేతలు “దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్న బిచ్చగాళ్ళా మారిపోయారు. బండి సంజయ్ ఉదయం లేస్తే దేవుళ్ల చుట్టూ తిరిగి ఓట్లు అడుగుతారు. దేశ్ ముఖ్ మాటకు కట్టుబడి ఉన్నాను. సెక్యూరిటీ లేకుండా రావడానికి దమ్ముందా? బీసీ రిజర్వేషన్లపై దొంగాట ఆడుతున్నారు” అని మండిపడ్డారు. ఈటల రాజేందర్ ముఖం చాటేసుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

బీఆర్ఎస్‌పై కూడా తీవ్ర స్థాయిలో మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. “కవిత లిక్కర్ రాణిగా నిజామాబాద్‌కు చెడ్డపేరు తెచ్చారు. కేసీఆర్ కుటుంబం అంతా దొంగల ముఠా. రాష్ట్రాన్ని దోచుకున్నామని కవిత స్వయంగా అంగీకరించటం హర్షణీయమని, కానీ ఐదేళ్ళ ముందే చెబితే సన్మానించేవాళ్లం” అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ కనుమరుగవుతుందని తేల్చి చెప్పారు.

దోచుకున్న సొమ్ములో వాటాల పంపకాల్లో తేడాల వల్లే కేసిఆర్ కుటుంబంలో కుమ్ములాటలు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సమానత్వానికి మారు పేరు అని టీపిసిసి చీఫ్ పేర్కొన్నారు. “కార్యకర్తల కృషివల్లే పార్టీ అధికారంలోకి వచ్చింది. రాహుల్ గాంధీ ఆశయమైన ఎవరు ఎంతో వారి వాటా వారికంత నినాదానికి సీఎం రేవంత్ రెడ్డి ఊపిరి పోశారు” అని తెలిపారు. కుల సర్వేలో 56.33 శాతం బీసీలు ఉన్నారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.

# 10న రాష్ట్ర బీజేపీ నేతలతో ప్రధాని భేటీ



**11న కూడా ఎంపీలు, ముఖ్యనేతలతో చర్చలు**

**పాల్గొననున్న అమిత్ షా, జేపీ నడ్డా**

**తెలంగాణలో అధికార సాధన వ్యూహంపై చర్చ!**

హైదరాబాద్: ఈ నెల 10, 11 తేదీల్లో తెలంగాణ బీజేపీ ఎంపీలు, ముఖ్యనేతలతో ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశం కానున్నారు. తెలంగాణలో బీజేపీ ‘యాక్షన్ ప్లాన్’ను ఖరారు చేసేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఈ భేటీకి ముందే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు శని, ఆదివారాల్లో నడ్డా ఆధ్వర్యంలో రాష్ట్ర ఎంపీలకు శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ వరుస భేటీలతో బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చెబుతున్నారు.

**అధికార సాధనే లక్ష్యంగా వ్యూహరచన**

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లకే పరిమితమైనా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సమానంగా 8 సీట్లు గెలుచుకోవడం, అనంతరం 3 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండింటిని గెలుచుకోవడంతో రాష్ట్రంలో పార్టీకి ఆదరణ పెరుగుతోందని బీజేపీ అగ్ర నాయకత్వం భావిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో కచ్చితమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీ ప్రస్తుత పరిస్థితులు, కార్యవర్గ కూర్పుపై సందిగ్ధత, అసంతృప్తులు, సమన్వయ లేమి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వమే సీబీఐ విచారణ కోరటంతో దీనిని అవకాశంగా మార్చుకోవాలని ఇప్పటికే ముఖ్య నేతలు ఉద్బోధ చేసినట్టు సమాచారం. అంతర్గత, బహిర్గత సమస్యలతో బీఆర్ఎస్ బలహీనపడటంతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు ఇదే మంచి తరుణమని బీజేపీ నేతలు భావిస్తున్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాలని భావిస్తున్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని రాష్ట్ర పార్టీకి నాయకత్వం నిర్దేశించినట్టు సమాచారం. ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్,ఇతర పార్టీల నుంచి మరింత మందిని చేర్చుకునే పనిని వేగవంతం చేయాలని నిర్ణయించింది.

# వరంగల్‌లో కుంభవృష్టి




**రెండు గంటల వ్యవధిలో కాలనీలు, రహదారులు జలమయం**

వరంగల్ రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద వరదనీటిలో చిక్కుకున్న బస్సులోని ప్రయాణికులను బయటకు తీసుకొస్తున్న పోలీసులు

వరంగల్: వరంగల్ నగరంలో ఆదివారం ఉదయం కుండపోత వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి కాలనీలు జలమయమయ్యాయి. రహదారులు చెరువులను తలపించాయి. పాపయ్యపేట ఎస్సీ కాలనీలోని ఇళ్లలోకి వరదనీరు చేరడంతో నిత్యావసర వస్తువులు తడిసిపోయాయి. నిద్ర లేవగానే ఇళ్ల ముందు వరద ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరంగల్ రైల్వే అండర్‌బ్రిడ్జి కిందకు వరద చేరి చెరువును తలపించింది. అదే సమయంలో మహబూబాబాద్ నుంచి వరంగల్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సు నీటిలో చిక్కుకుంది. దాని వెనకాల అన్నారం నుంచి వరంగల్‌కు వస్తున్న బస్సు పక్కన కొత్తగా నిర్మించిన మరోదారి (ఎదురుదారి) గుండా వెళ్లి వరదనీటిలో ఆగిపోయింది. ఓ ఆటో సైతం వరదలో మునిగింది. రెండు బస్సుల్లో ఉన్న ప్రయాణికులు ఆందోళనతో కేకలు వేశారు. ద్విచక్ర వాహనదారులు చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మిల్స్‌కాలనీ పోలీసులతోపాటు, ఇంతేజార్‌గంజ్ సీఐ షుకూర్, సిబ్బంది అక్కడికి చేరుకొని రెండు ఆర్టీసీ బస్సుల్లో ఉన్న ప్రయాణికులను తాళ్లు, తలుపు చెక్కల సాయంతో వరదనీటి నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అనంతరం బస్సులను గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ డీఆర్ఎఫ్ మాన్‌సూన్ రెస్పాన్స్ బృందాలు క్రేన్ సాయంతో బయటకు తీశాయి. మిగతా బస్సులను దారి మళ్లించారు. ఈ మార్గంలో ఉదయం 8.30 గంటల నుంచి రాకపోకలు స్తంభించగా.. మధ్యాహ్నం 3.30 గంటల తర్వాత పునరుద్ధరించారు.

## ‘ట్రిపుల్ ఆర్’ ఎలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వమే మారాలేమో: రాజగోపాల్‌రెడ్డి



సంస్థాన్ నారాయణపురం: రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్)లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ (ఉత్తర భాగం) రైతులు తమకు న్యాయం చేయాలంటూ తొక్కని గడప లేదని, గల్లీ నుంచి దిల్లీ వరకు పెద్దలను కలిసినా ప్రయోజనం లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఓ పరిశ్రమ యాజమాన్యం కోసం భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో ఎలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. ఇప్పుడు దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ మారాలంటే ఉత్తర భాగానిదీ మారాలని, ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమోనని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురంలో భూనిర్వాసితులతో ఎమ్మెల్యే ఆదివారం సమావేశమై మాట్లాడారు. ‘నాకు అన్యాయం జరిగినా ఊరుకున్నా. కానీ, మీకు జరిగితే ఎంత దూరమైనా వెళ్తా. అవసరమైతే ‘ట్రిపుల్ ఆర్’ రద్దయినా సరే... అన్యాయం జరగనివ్వను. ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తేనే సమస్య పరిష్కారమవుతుంది. అధికార పార్టీ ఎమ్మెల్యేనైనా.. అన్యాయం జరిగితే మీ కోసం ప్రభుత్వంతో పోరాడటానికి సిద్ధం. పదవి ఇచ్చినా... చప్పుడు చేయకుండా కూర్చోను. నా ప్రాంత ప్రజలే ముఖ్యమని సీఎంకు చెబుతా. మీ నమ్మకాన్ని వమ్ము చేయను. ‘ట్రిపుల్ ఆర్’లో మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఎక్కువగా భూములు కోల్పోతున్నారు. నాకు తెలియకుండానే, నాతో చర్చించకుండానే దీన్ని నిర్ణయించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను. అవసరమైతే కేంద్ర మంత్రులను కలుస్తాను’ అని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## స్థిరంగా బంగారం ధర..

ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 8న) ఉదయం 6.30 గంటల సమయానికి పలు నగరాల్లో బంగారం ధర ఎలా ఉందో తెలుసుకుందాం..స్థిరంగా బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 8న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 08, 480కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 99, 440కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 08, 610కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 99, 590కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 08, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 99, 440కి చేరింది వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

# జీఎస్టీ 2.0.. కాంగ్రెస్ క్రెడిట్‌పై నిర్మలమ్మ చురకలు



వస్తు సేవల పన్ను 2.0 క్రెడిట్ ముమ్మాటికీ తమదేనంటున్న కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చురకలంటించారు. గతంలో జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని విమర్శించినవాళ్లే.. ఇప్పుడు 2.0కు క్రెడిట్ తీసుకుంటున్నారని అన్నారామె. గతంలో వస్తు సేవల పన్నును గబ్బర్ సింగ్ టాక్స్ అని అభివర్ణించిన ప్రతిపక్ష నేతలు.. ఇప్పుడు అదే పన్ను వ్యవస్థలో మార్పుల క్రెడిట్‌ను ఖాతాలో వేసుకుంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు. జీఎస్టీ 2.0 అనేది ప్రజల కోసం, వ్యాపారాల కోసం తీసుకున్న నిర్ణయం. ఇది రాజకీయ విమర్శలకు సమాధానం కాదు. కానీ, గతంలో దీనిని ‘గబ్బర్ సింగ్ టాక్స్’ అని పిలిచినవాళ్లే ఇప్పుడు దీన్ని తమ విజయం అని చెప్పుకోవడం ఆశ్చర్యకరంగా అనిపిస్తోంది అని ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ అన్నారు. అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ తమ పాలనలో దీన్ని ఎందుకు అమలు చేయలేకపోయిందో చెప్పాలి? అని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ పాలనలో జీఎస్టీ అమలు చేయడం అసాధ్యమని భావించిందని, కానీ మోదీ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసి, ఇప్పుడు రెండో దశ సంస్కరణలు కూడా తీసుకువస్తోందని పేర్కొన్నారు. పన్ను శ్లాబ్‌ల సరళీకరణ, 5% , 18% ప్రధాన శ్లాబ్‌లు, 40% సిన్ టాక్స్ (తంబాకూ, లగ్జరీ వస్తువులపై) జీఎస్టీ 2.0లో కీలక మార్పులని చెప్పొచ్చు. అయితే.. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి దీనిని ఆయుధంగా చేసుకునే ప్రతిపక్షాలు ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. జీఎస్టీ 2.0పై స్పందించిన కాంగ్రెస్ నేతలు.. ఇది రాహుల్ గాంధీ 2016లో సూచించిన 18% జీఎస్టీక్యాప్ను అనుసరించడమే అని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0లో సాధారణ వినియోగదారులకు ప్రయోజనం కలగాలన్న ఉద్దేశంతో తీసుకున్న చర్యలపై తమ పాత్రను గుర్తు చేశారు. ఇదిలా ఉంటే.. జీఎస్టీని గబ్బర్ సింగ్ టాక్స్ అని మొదటగా పిలిచిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ. 2017 అక్టోబర్‌లో గుజరాత్ గాంధీనగర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఈ వ్యాఖ్య చేశారు. జీఎస్టీలో 28% అత్యధిక పన్ను ఉంది, మూడు రిటర్న్ ఫారమ్‌లు ఉన్నాయి. ఇది ప్రజలపై భారం పెడుతోంది. ఇది గబ్బర్ సింగ్ టాక్స్‌లా ఉంది అని అన్నారాయన. బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ షోలేలోని విలన్ గబ్బర్ సింగ్ లాగా, ప్రభుత్వం ప్రజల వద్ద నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తోందన్న ఉద్దేశంతో ఆయన పై వ్యాఖ్య చేశారు. జీఎస్టీ అమలులో బహుళ పన్ను శ్లాబ్‌లు, క్లిష్టమైన కంప్లయన్స్ విధానం ఉండటం వల్ల చిన్న వ్యాపారులు, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ సమయంలో ప్రతిపక్షాలు ఆరోపించాయి కూడా.

# అటు షూటింగ్, ఇటు ఎడిటింగ్..



రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న పాన్ ఇండియా మూవీ 'పెద్ది' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, శివరాజ్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. సినిమా సగం పూర్తయిందని, వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్‌గా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. షూటింగ్, ఎడిటింగ్ ఒకేసారి చేస్తూ, అనుకున్న సమయానికి సినిమాను విడుదల చేయడానికి చిత్ర యూనిట్ కృషి చేస్తోంది. త్వరలో మొదటి పాటను విడుదల చేయనున్నారు.

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ 'పెద్ది'. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ యాక్టర్ శివరాజ్ కుమార్ పవర్‌ఫుల్ రోల్ ప్లే చేస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఇప్పుడు ఓ కీలక అప్డేట్ అందించారు.

'పెద్ది' సినిమాని వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాడానికి సన్నాహాలు చేస్తున్నారు. దానికి తగ్గట్టుగానే షూటింగ్ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు. సినీ కార్మికుల సమ్మె కారణంగా కొన్ని రోజులు బ్రేక్ తీసుకున్న టీమ్. మళ్లీ బిజీ అయిపోయింది. ఓవైపు చిత్రీకరణ చేస్తూనే, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఏ రోజు షూట్ చేసిన ఫుటేజీని ఆరోజే ఎడిటింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది.

"పెద్ది ఎడిటింగ్ ప్రాసెస్ జరుగుతోంది. ఒకేసారి షూటింగ్, ఎడిటింగ్ చేస్తూ చిత్ర బృందం 24 గంటలూ పనిచేస్తోంది. సినిమా నిర్మాణం సగం పూర్తయింది" అని మేకర్స్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 'వర్క్ లో కీ క్రాఫ్ట్స్ మెన్' అంటూ ఈ సందర్భంగా ఓ ఫోటోని కూడా షేర్ చేశారు. ఇందులో డైరెక్టర్ బుచ్చిబాబుతో పాటుగా సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి కనిపిస్తున్నారు


# 'అఖండ 2' రిలీజ్ ఎప్పుడో..

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ మోస్ట్ సక్సెస్ ఫుల్ హీరో – డైరెక్టర్ కాంబో ఇది. వీరిద్దరి కలయికలో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ విజయాలు సాధించాయి. దీంతో ప్రస్తుతం ఈ ఇద్దరూ కలిసి చేస్తున్న 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దసరా స్పెషల్ గా థియేటర్లలోకి వస్తుందనుకున్న ఈ సినిమా పోస్ట్ పోన్ అయింది. విడుదల వాయిదా పడటానికి కారణమేంటో బాలయ్య వెల్లడించారు. అంతేకాదు మళ్లీ రిలీజ్ ఎప్పుడో ప్రకటించారు.

'అఖండ 2' సినిమాని సెప్టెంబర్ 25వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని మేకర్స్ అప్పుడెప్పుడో ప్రకటించారు. దసరా స్లాట్ ని బుక్ చేసుకున్న ఫస్ట్ మూవీ ఇదే. కానీ అదే తేదీకి పవన్ కళ్యాణ్ 'ఓజీ' సినిమాని షెడ్యూల్ చేయడంతో అఖండ సీక్వెల్ వెనక్కి తగ్గే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పిన సమయానికే వస్తుందని టీమ్ చెప్పుకుంటూ వచ్చింది. అయితే చివరకు విడుదల వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పోటీకి భయపడే పోస్ట్ పోన్ చేసుకున్నారని పవర్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. అయితే బాలయ్య మాత్రం మ్యూజిక్ డైరెక్టర్ థమన్ కారణంగానే సినిమా వాయిదా పడినట్లు చెబుతున్నారు.



సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న బాలకృష్ణ.. ఇటీవల నిమ్మకూరుకు వెళ్లి తన తల్లిదండ్రులు ఎన్టీఆర్ – బసవతారకం విగ్రహాలకు నివాళులర్పించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా తన సినిమాల గురించి బాలయ్య మాట్లాడుతూ.. "అఖండ–2 రాబోతోంది. సెప్టెంబర్ 25న రావడం లేదు. డేట్ త్వరలోనే చెప్తాం. డిసెంబర్ మొదటి వారంలో వస్తుంది. ఈ సినిమా కోసం తనకిచ్చిన టైమ్ సరిపోదన్నాడు థమన్. మొదటి భాగానికే సబ్ వూఫర్స్ పేలిపోయాయి. ఇక ఈ సినిమా ఎలా ఉంటుందో ఆలోచించండి. అఖండకు రెట్టింపు కాదు, దానికి 50 ఇంతలు ఉంటుంది. మంచి ఉద్దేశ్యంతో సినిమా తీశాం" అని అన్నారు.





# టార్గెట్ అన్ని రూ.వేల కోట్లా?

తెలుగు సినిమాకి అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చిన దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి . 'బాహుబలి' సిరీస్‌తో పాన్ ఇండియా రేంజులో మెరిసిన ఆయన 'ఆర్ఆర్ఆర్'తో ఆస్కార్ రేంజుకి చేరుకున్నాడు. ఇప్పటివరకు కెరీర్లో ఓటమి ఎరుగని రాజమౌళి, ప్రస్తుతం మహేశ్‌బాబుతో ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫారెస్ట్ అడ్వంచర్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఆఫ్రికా దేశాల్లోని అడవుల్లో జరుగుతోంది. ఈ సందర్భంగా కెన్యా దేశ మంత్రి ముసాలియా ముదావాదిని రాజమౌళి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదావది ఈ చిత్రం గురించి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. 120 కంటే ఎక్కువ దేశాల్లో విడుదల కానున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా వంద కోట్ల మంది ప్రేక్షకులకు చేరువ కానుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే 'SSMB29' గురించి ఓ ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. ఈ మూవీ టార్గెట్ రూ.10వేల కోట్ల అని తెలుస్తోంది. ఇప్పటివరకు తెలుగు ప్రేక్షకులకి పాన్ ఇండియా అనే మాటే తెలుసు. ఈ చిత్రం ద్వారా రాజమౌళి పాన్ వరల్డ్‌ని పరియం చేయనున్నాడు. కెన్యా మంత్రి చెబుతున్నట్లు ఈ చిత్రం 100 కోట్ల మందికి చేరువ అయ్యిందంటే టిక్కెట్‌కి కనీసం 100 రోజులు వేసుకున్నా రూ.10వేల కోట్ల రావడం గ్యారంటీ అని చెప్పొచ్చు. ఇదే నిజమైతే 'SSMB29' హాలీవుడ్ చిత్రాలనే దాటేసేలా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ సుమారు రూ.1200 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. భారతీయ సినీ చరిత్రలో ఇప్పటివరకు ఈ స్థాయిలో తెరకెక్కుతోన్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం.


రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' సిరీస్ చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా రూ.2500 కోట్లకు పైగా వసూలు చేసింది. అలాగే 'ఆర్ఆర్ఆర్' మూవీ రూ.1300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. ఈ రెండు సినిమాల బడ్జెట్ రూ.500 కోట్లలోపే ఉండటం గమనార్హం. పైగా అవన్నీ పాన్ ఇండియా భాషల్లో కేవలం కొన్ని దేశాల్లోనే రిలీజ్ అయ్యాయి. అయితే ఇప్పుడు యూనివర్శల్ కాన్సెప్ట్‌తో రూ.1200 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న 'SSMB29' చిత్రాన్ని 120 దేశాల్లో 100 కోట్ల మంది చూసేలా రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నాడు.

రాజమౌళి ప్లాన్ వర్కౌట్ అయితే రూ.10వేల కోట్ల టార్గెట్ పెద్ద కష్టమేమీ కాదని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ భారీ ప్రాజెక్టును గ్లోబల్‌గా ప్రమోట్ చేయడానికి హాలీవుడ్ ప్రముఖ ఏజెన్సీలతో రాజమౌళి ఒప్పందం చేసుకున్నారు. ప్రచార కార్యక్రమాల నుంచి రిలీజ్ అయ్యేంత వరకు అన్ని పనులు అంతర్జాతీయ స్థాయిలో చేపట్టనున్నారు. మొత్తానికి ఒక తెలుగు చిత్రం ద్వారా రాజమౌళి హాలీవుడ్‌కి వణుకు పుట్టించడం ఖాయమని అంటున్నారు.

# మురుగదాస్‌ని ఆకాశానికెత్తేస్తోన్న కోలీవుడ్

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగ దాస్‌కి తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంది. ఆయన తీసిన 'గజిని' మూవీకి టాలీవుడ్ ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టడ ంతో ఆ వెంటనే చిరంజీవితో 'స్టాలిన్' మూవీ తీసే ఛాన్స్ కొట్టేశారు. ఆ చిత్రం యావరేజ్‌గా నిలిచినా మెగా ఫ్యాన్స్‌కి మాత్రం తెగ నచ్చేసింది. 'గజిని' రీమే క్‌తో బాలీవుడ్‌లోనూ బ్లాక్‌బస్టర్ అందు కున్నాడు. ఆ తర్వాత సెవెన్త్ సెన్స్, తుపాకీ చిత్రాలతో మరింత స్టార్‌డమ్ వచ్చినా అక్కడి నుంచే ఆయన డౌన్‌ఫాల్ మొదలైంది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ఎంతో నమ్మకంతో ఛాన్స్ ఇవ్వగా 'స్పైడ´ర్'తో నిరాశ పరిచాడు. ఆ చిత్రం డిజా స్టర్ కావడంతో టాలీవుడ్, కోలీవుడ్‌లో ఆయన్ని పట్టించుకునేవారే కరువయ్యారు.

దీంతో రూటు మార్చి బాలీవుడ్‌కి వెళ్లిన ఆయన సల్మాన్‌ఖాన్, రష్మిక మందానా జంటగా



'సికిందర్' తెరకెక్కిం చాడు. ఎన్నో అంచనాల మధ్య ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. మురుగదాస్‌పై బాలీవుడ్ తీవ్రంగా మండిపడింది. తనపై వచ్చిన ఆరోపణ లపై మురుగదాస్ ఘాటుగానే స్పందించారు. ' ఈ స్టోరీ నా హృదయా నికి చాలా దగ్గరగా ఉన్నా నేను బాగా తీయలేకపోయాను. గజినీ రీమేక్ మూవీ అయినా బాగానే ఆడింది. సికిందర్ స్ట్రయిట్ సినిమా. కానీ అక్కడ నాకు కమాండింగ్ యూనిట్ లేకుండా పోయి ంది. నేను ముందుగా అనుకున్న కథని మార్చేశారు. అందువల్లే సికిందర్ వైఫల్యానికి నేను బాధ్యత వహించను' అని చెప్పుకొచ్చారు.



# నాగ చైతన్య 16 ఏళ్ల సినీ ప్రయాణం..

లెజండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు మనవడిగా, కింగ్ నాగార్జున కొడుకుగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టారు నాగ చైతన్య. 'జోష్' అనే సినిమాతో హీరోగా పరిచయమయ్యారు. దిల్ రాజు నిర్మాణంలో వాసు వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం 2009 సెప్టెంబర్ 5వ తేదీన విడుదలైంది. అంటే ఈ సినిమా వచ్చి నేటికి పదహారేళ్లు గడిచిపోయింది. టాలీవుడ్ లో చైతూ 16 ఏళ్ల సినీ కెరీర్ పూర్తి చేసుకున్న సందర్భంగా అభిమానులు, నిర్మాణ సంస్థలు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేస్తున్నారు. అక్కినేని నాగచైతన్య తన 16 ఏళ్ల కెరీర్ లో 23 సినిమాల్లో నటించారు. ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ తో వచ్చినప్పటికీ, స్క్రిప్ట్ సెలక్షన్ లో వైవిధ్యం చూపిస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. అభిమానులు యువసామ్రాట్ అని పిలుచుకునే స్థాయికి చేరుకున్నారు. చైతూ ప్రస్తుతం కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో NC 24 అనే వర్కింగ్ టైటిల్ తో ఓ సినిమా చేస్తున్నారు. ఇదొక పాన్ ఇండియా మూవీ. ఇప్పటికే రిలీజైన మేకింగ్ వీడియో ఆకట్టుకుంది. తాజాగా సరికొత్త పోస్టర్ ను పంచుకున్నారు. "16 సంవత్సరాల ఛార్మ్. 23 అద్భుతమైన సినిమాలు. ఈ ప్రత్యేక మైలురాయికి చేరుకున్నందుకు మా హీరో నాగ చైతన్యకి అభినందనలు. మీ జర్నీలో భాగమైనందుకు గర్వంగా ఉంది. NC 24 మ్యాజికల్ వరల్డ్ ను చూపించడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం. షేర్ చేసిన పోస్టర్ లో చైతన్య గుహల మధ్య స్పార్కింగ్ లైట్ పట్టుకొని నిలబడి ఉన్నారు. సెటప్ అంతా చూస్తుంటే అతను దేని కోసమో అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి 'వృష కర్మ' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లుగా టాక్ నడుస్తోంది. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# అక్కినేని హీరోతో మరోసారి మీనాక్షి

సినీ ఇండస్ట్రీలో అదిగో పులి అంటే అదిగో తోక అనే బ్యాచ్ ఎక్కువగా ఉంటారు. ఎవరైనా హీరో హీరోయిన్లు వరుస చిత్రాల్లో నటించినా, ఎక్కడైనా రెండు మూడుసార్లు కనిపించినా వాళ్లిద్దరి మధ్య ఏదో రిలేషన్ ఉందని పుకార్లు సృష్టిస్తుంటారు. బాలీవుడ్‌తో పోలిస్తే టాలీవుడ్‌లో ఇలాంటి రూమర్స్ తక్కువే అయినా కొందరు దీనికి బలవుతుంటారు. హీరో సుశాంత్ , మీనాక్షి చౌదరి మధ్య ఏదో నడుస్తోందని కొన్నాళ్లుగా వార్తలు గుప్పుమంటున్నాయి. వీళ్లిద్దరు తరుచూ కలుస్తుంటారని, త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్నారని కొంతకాలంగా వార్తలొస్తున్నాయి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మీనాక్షికి ఆ మూవీ హీరో అయిన సుశాంత్‌తో మంచి స్నేహం ఉంది. ఆ తర్వాత సుశాంత్ హీరో నుంచి క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారిపోగా మీనాక్షి మాత్రం వరుస ఆఫర్లతో క్రేజ్ తెచ్చుకుంది. ఆమె కెరీర్లోనూ ఎన్నో ఫ్లాపులున్నా 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ అందుకుంది. అయితే ఈ చిత్రం తర్వాత కూడా ఆమె కెరీర్ స్పీడ్ అందుకోలేదు. సుశాంత్‌తో తనకున్న బంధంపై వచ్చే రూమర్లను మీనాక్షి చాలాసార్లు ఖండించింది. తామిద్దరం మంచి ఫ్రెండ్స్ మాత్రమేనని, అంతకుమించి ఏమీ లేదని చెప్పినా రూమర్స్ మాత్రం ఆగలేదు.

తాజాగా సుశాంత్‌తో ఎయిర్‌పోర్టులో కనిపించింది మీనాక్షి చౌదరి. ఇద్దరు చాలా క్లోజ్‌గా మాట్లాడుకుంటూ నడుస్తోన్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో మీనాక్షి చౌదరి తన ముఖానికి మాస్క్ వేసుకొని హ్యాండ్ బ్యాగ్‌తో కనిపించగా.. సుశాంత్ లగేజ్ ట్రాలీతో పాటు మరో బ్యాగ్ చేత్తో పట్టుకుని నడుస్తున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దీంతో వీరిద్దరి గురించి మళ్లీ పుకార్లు షికారు చేస్తున్నాయి. మరి ఇప్పుడైనా ఈ జంట తమ మధ్యనున్న రిలేషన్ గురించి మరోసారి క్లారిటీ ఇస్తారా.. లేదా మీకు తోచినట్లు ఊహించుకోండని పట్టించుకోవడం మానేస్తారా చూడాలి.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌కి మీనాక్షికి లక్కీగా మారిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ నుంచి వచ్చిన 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్' చిత్రాల్లో ఆమె నటించింది. ముఖ్యంగా లక్కీ భాస్కర్‌లో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఆమె చేతిలో నవీన్ పోలిశెట్టితో 'అనగనగా ఒక రాజు' చిత్రంలో నటిస్తోంది. ఈ మధ్య కాస్త గ్యాప్ తీసుకున్న జపాన్ వెళ్లిన ఈ బ్యూటీ అక్కడి దిగిన ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో షేర్ చేసింది. తాజాగా ఎయిర్‌పోర్టులో సుశాంత్‌తో కనిపించి మరోసారి గాసిప్స్‌కి ఊతమిచ్చింది.



# 'ఓజీ'పై అదిరిపోయే అప్‌డేట్

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ' ఓజీ '. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహించాడు. 'రన్ రాజా రన్', 'సాహెూ' చిత్రాలతో మెప్పించిన సుజీత్‌ఈ మూవీలో పవన్‌ని ఎలా చూపిస్తాడోనని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ విలన్‌రోల్ పోషిస్తున్నాడు. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, ప్రకాష్‌రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఫస్ట్‌లుక్, గ్లింప్స్, టీజర్లకు అనూహ్యమైన రెస్పాన్స్ రాగా.. ఈ మూవీ నుంచి ప్రతి అప్‌డేట్ ఫ్యాన్స్‌కి కిక్కిస్తోంది. ఇటీవల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్ మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ మొదలు కాగా గత రికార్డులన్నింటినీ చెరిపేస్తూ టిక్కెట్స్ భారీగా సేల్ అవుతున్నాయి.

రిలీజ్ దగ్గర పడుతున్న కొద్దీ 'ఓజీ'కి సంబంధించి అదిరిపోయే అప్‌డేట్లు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా వినిపిస్తోన్న న్యూస్ ప్రకారం పవన్ కళ్యాణ్ ఇందులో డ్యుయెల్ రోల్‌లో కనిపించనున్నాడట. ఇందులో ఒకటి గ్యాంగ్‌స్టర్ రోల్ కాగా.. మరొకటి ఎమోషనల్‌గా సాగే పాత్రట. పవన్ కళ్యాణ్ తన కెరీర్లో ఇప్పటివరకు ద్విపాత్రాభినయం చేయలేదు. దీంతో ఈ న్యూస్ ఇప్పుడు వైరల్ అవుతోంది. పవన్ నిజంగా డ్యుయెల్ రోల్ చేస్తే 'ఓజీ'పై మరింత హైప్ క్రియేట్ కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. అదేరోజు నందమూరి బాలకృష్ణ 'అఖండ 2' రిలీజ్ కావాల్సి ఉండగా వాయిదా పడింది. దీంతో సింగిల్‌గానే రానుండటం 'ఓజీ'కి కలిసి రానుంది. నిజానికి 'ఓజీ' మూవీ ఎప్పుడో రిలీజ్ కావాల్సి ఉంది. అయితే పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో షూటింగ్ ఆలస్యం కావడంతో సినిమా పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. మొత్తానికి పవన్ వీలు చూసుకుని షూటింగ్ పూర్తి చేయడంతో మేకర్స్ ఊపిరి పీల్చుకున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నింటికీ శరవేశంగా పూర్తిచేసి సెప్టెంబర్ 25న రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 'హరిహర వీరమల్లు'తో ఫ్యాన్స్‌ని నిరాశపరిచినా పవన్ కళ్యాణ్.. 'ఓజీ'తో ఫుల్ మీల్స్ పెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించి ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,